


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు





సంపుటి : 9 సంచిక : 264 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ శుక్రవారం 29 మే 2026 వెల : 1/-రూ ॥

VOLUME :9 ISSUE :264 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA FRI 29 MAY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur




## జల వివాదాలు.. రాష్ట్రాలకు మోదీ కీలక సూచన

పెన్ పవర్ డెస్క్: అంతర్రాష్ట్ర జల వివాదాలను సహకార ధోరణితో పరిష్కరించుకోవాలని రాష్ట్రాలకు ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. సకాలంలో అనుమతులు, సాంకేతికత ఆధారిత పర్యవేక్షణ ద్వారా ఈ సమస్యలను అధిగమించాలన్నారు. ఈ విషయంలో కెన్-బెట్వా ప్రాజెక్టు ఓ నమూనాగా నిలవాలని చెప్పారు. కెన్-బెట్వా నదుల అనుసంధాన ప్రాజెక్టు సహా

- మిగతా 2లో




## న్యాయవ్యవస్థలోనూ అవినీతి ఉంది .. మద్రాస్ హైకోర్టు సంచలన వ్యాఖ్యలు

పెన్ పవర్ డెస్క్:తమిళ చిత్రం కరుప్పు నిషేధించాలంటూ వేసిన పిటిషన్ పై మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. న్యాయ వ్యవస్థను చెడుగా చిత్రీకరిస్తున్నారంటూ దాఖలైన పిటిషన్‌ను కోర్టు పూర్తిగా కొట్టివేసింది.

- మిగతా 2లో




వివరాలు 2లో..



## యువతకు అవకాశాల వెల్లువ.. నైపుణ్యాలతో సిద్ధంగా ఉండండి

- రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షిస్తున్నామన్న మంత్రి లోకేష్
- అవకాశాలకు అనుగుణంగా యువతను నైపుణ్య వనరులుగా తీర్చిదిద్దుతాం
- సోషల్ మీడియాలోని ఫేక్ కంటెంట్‌పై అప్రమత్తంగా ఉండాలని సూచన
- విజయానికి దగ్గరి దారులు లేవని, కష్టపడితేనే ఫలితం ఉంటుందన్నారు
- యువత రాజకీయాల్లోకి రావాలని, టీడీపీ అవకాశాలు కల్పిస్తుందని పిలుపు

పెన్ పవర్ డెస్క్:యువత అంకితభావం, సమష్టి కృషి, త్యాగనిరతి వంటి గుణాలను అలవర్చుకుని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని, వాటిని అందిపుచ్చుకునేందుకు యువతను నైపుణ్యం కలిగిన మానవ వనరులుగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ

- మిగతా 2లో

## ఎకరం రూ.237 కోట్లు.. రాయదుర్గంలో రికార్డు ధర

- టీజీఐఐసీ వేలంలో రికార్డు ధర పలికిన ధర
- పాన్ మక్తాలోని సర్వే నెంబర్‌లోని 6 ఎకరాల 29 గుంటలకు వేలం
- వేలంలో భూమిని దక్కించుకున్న గౌర వెంచర్స్




పెన్ పవర్ డెస్క్:హైదరాబాద్ నగరంలో భూమి మరోసారి రికార్డు ధర పలికింది. టీజీఐఐసీ వేలంలో ఎకరా భూమి రూ.237 కోట్లు పలికి సరికొత్త రికార్డును సృష్టించింది. రాయదుర్గంలోని పాన్ మక్తాలోని సర్వే నెంబర్ 83/1లో 6 ఎకరాల 29 గుంటలకు వేలం వేశారు.

- మిగతా 2లో

## జగన్ పీఏ కేఎన్ఆర్ నివాసంలో సిట్ తనిఖీలు



- మద్యం కుంభకోణంలో జగన్ మాజీ పీఏ కేఎన్ఆర్ ఇంట్లో సిట్ సోదాలు
- విజయవాడలోని నివాసంలో తనిఖీలు, సిట్ ఆఫీసులో కొనసాగుతున్న విచారణ
- కేఎన్ఆర్ భార్య పేరిట భారీగా ఆస్తులు, బ్యాంకు డిపాజిట్లు ఉన్నట్టు గుర్తింపు
- మొన్న 9.5 గంటల పాటు ప్రశ్నించిన అధికారులు.. నేడూ కొనసాగింపు

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో దర్యాప్తు ముమ్మరమైంది. ఇందులో భాగంగా వైసీపీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి జగన్ వ్యక్తిగత సహాయకుడు

- మిగతా 2లో


## అన్న క్యాంటీన్లను ఎత్తివేయొద్దని అసెంబ్లీ సాక్షిగా చెప్పినా జగన్ వినలేదు

- జగన్ హయాంలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదన్న అచ్చెన్న
- చేసిన అభివృద్ధిని చెప్పుకోకపోవడం వల్లే 2019లో టీడీపీకి నష్టం జరిగిందని వ్యాఖ్య
- వైసీపీ మరోసారి అధికారంలోకి రాకుండా పాతిపెడదామన్న అచ్చెన్న



పెన్ పవర్ డెస్క్: వైసీపీ అధినేత జగన్ పై ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు విమర్శలు గుప్పించారు. మహానాడులో ఆయన మాట్లాడుతూ... జగన్ హయాంలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదని అన్నారు. ఏ రాష్ట్రానికైనా పరిశ్రమల ద్వారానే ఆదాయం, ఉద్యోగాలు వస్తాయని చెప్పారు.

- మిగతా 2లో



## మహానాడు సంచలన రికార్డు సృష్టించింది

- మహానాడుకు 11 లక్షల మంది హాజరయ్యారన్న నారా లోకేశ్
- వీరంతా ఈ-అటెండెన్స్ లో నమోదు చేయించుకున్నారని వెల్లడి
- అన్ని నియోజకవర్గాల్లో మహిళా నాయకత్వాన్ని తయారు చేస్తామన్న లోకేశ్
- రాజారెడ్డి అరాచకాలను ప్రజలకు తెలియజేసిన ఘనత జగన్ దేనని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:తొలిసారి హైబ్రిడ్ మోడల్ లో నిర్వహిస్తున్న మహానాడు సంచలన రికార్డు సృష్టించిందని టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ తెలిపారు. మహానాడు కార్యక్రమాలకు 11 లక్షల మంది క్యాడర్ హాజరయ్యారని ఆయన వెల్లడించారు. ఈ-అటెండెన్స్ లో వీరంతా నమోదు

- మిగతా 2లో

## కాజీపేటలో రైళ్ల తయారీ యూనిట్ పూర్తి కావొచ్చింది

- త్వరలో కాజీపేటలో ఇంటర్ సిటీ రైళ్ల తయారీ ప్రారంభమవుతుందని వెల్లడి
- రానున్న ఐదేళ్లలో 200 ఇంటర్ సిటీ రైళ్లను తయారు చేస్తుందన్న మంత్రి
- ఇక్కడ తయారయ్యే రైళ్లను స్వల్ప దూర ప్రయాణాల కోసం వినియోగిస్తామన్న మంత్రి

- మిగతా 2లో



## సీఎం పదవికి రాజీనామా చేశాను...

### సిద్ధరామయ్య భావోద్వేగ ప్రకటన

- కర్ణాటక ముఖ్యమంత్రి పదవికి సిద్ధరామయ్య రాజీనామా
- అధిష్ఠానం ఆదేశాల మేరకే ఈ నిర్ణయమన్న సిద్ధూ
- గవర్నర్ కార్యాలయంలో రాజీనామా పత్రం సమర్పణ
- సీఎంగా అవకాశం ఇచ్చిన అధిష్ఠానానికి కృతజ్ఞతలు
- పొరపాటున రాజకీయాల్లోకి వచ్చానంటూ భావోద్వేగం

పెన్ పవర్ డెస్క్:కర్ణాటక రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన పదవికి రాజీనామా చేశారు. గురువారం మధ్యాహ్నం డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తో కలిసి బెంగళూరులోని

- మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

### కింగ్ మేకర్ టు కింగ్ : మూడేళ్ల వెయిటింగ్..
## ఐదు దశాబ్దాల కల.. సీఎంగా డీకే

కర్ణాటక రాజకీయాల్లో అత్యంత కీలకమైన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తదుపరి ముఖ్యమంత్రిగా డిప్యూటీ సీఎం, కేపీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ పేరును సిద్ధూ స్వయంగా ప్రకటించారు. 2023 ఎన్నికల్లో పార్టీని ఒంటిచేత్తో గెలిపించిన డీకే శివకుమార్ సీఎం కావాలని కలలు కన్నారు. కానీ, అప్పుడు కాంగ్రెస్ అధిష్టానం సీనియార్టీకి ప్రాధాన్యమిచ్చింది. అయితే పార్టీని గెలిపించిన డీకేకు న్యాయం చేస్తామని అప్పట్లోనే హామీ ఇచ్చింది. సిద్ధూ, డీకే మధ్య అధికారాన్ని పంచుతూ నిర్ణయం తీసుకుందని అంటున్నారు. నాటి ఒప్పందం మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన బాధ్యతల నుంచి తప్పుకున్నారని చెబుతున్నారు.

**డీకే విధేయత**

కర్ణాటక కొత్త ముఖ్యమంత్రిగా ఎంపిక కానున్న డీకే శివకుమార్ కాంగ్రెస్ పార్టీ ట్రబుల్ షూటర్ గా గుర్తింపు తెచ్చుకున్నారు. పార్టీ ఎప్పుడు కష్టకాలంలో ఉన్నా ముందుగా డీకే రంగంలోకి దిగుతారని చెబుతున్నారు. ఒక విధంగా కాంగ్రెస్ బాహుబలిగా కీర్తి గడించారు. గాంధీ కుటుంబానికి నమ్మిన బంటుగా కొనసాగుతున్నారు. మెజార్టీ శాసనసభ్యులు మద్దతు ఉన్నప్పటికీ మూడేళ్ల క్రితం పార్టీ నిర్ణయానికే కట్టుబడి ఉండిపోయారు. ఈ మధ్య కాలంలో ఎన్నో ఆఫర్లు వచ్చినా, కాంగ్రెస్ పార్టీపై విధేయతతో గడప దాటలేదని పరిశీలకులు చెబుతున్నారు. డీకే విధేయతకు ఎట్టకేలకు కాంగ్రెస్ పట్టం కట్టిందని విశ్లేషిస్తున్నారు.

**బలమైన ఆకాంక్ష**

దశాబ్దాలుగా కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తున్న డీకే శివకుమార్ ఎప్పటికైనా రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలనే బలమైన ఆకాంక్షతోనే పనిచేసినట్లు ఆయన గురించి తెలిసిన వారు చెబుతారు. ముఖ్యంగా 2023 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఒంటిచేత్తో అధికారంలోకి తీసుకురావడంలో కేపీసీసీ అధ్యక్షుడిగా ఆయన వ్యూహాలు ప్రధాన పాత్ర పోషించాయని గుర్తు చేస్తున్నారు. ఆ సమయంలోనే ఆయన సీఎం పదవి కోసం గట్టిగా పట్టుబట్టినా, కాంగ్రెస్ అధిష్టానం సూచనతో వెనక్కి తగ్గారు. తన ఆకాంక్ష నెరవేర్చుకోడానికి మూడేళ్లుగా ఎంతో ఓపికగా నిరీక్షిస్తూ వచ్చారని అంటున్నారు.

**ట్రబుల్ షూటర్**

కాంగ్రెస్ పార్టీలో డీకే శివకుమార్‌కు "ట్రబుల్ షూటర్"గా తిరుగులేని స్థానం ఉంది. పార్టీ ఎప్పుడు సంక్షోభంలో పడినా డీకే రంగంలోకి దిగుతారు. గతంలో గుజరాత్ రాజ్యసభ ఎన్నికల సమయంలో పార్టీ నేత అహ్మద్ పటేల్ గెలుపు కోసం కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కర్ణాటకకు తీసుకువచ్చి క్యాంపు నిర్వహించారు. ఆ విధంగా డీకే పేరు జాతీయ స్థాయిలో మారమోగిపోయింది. ఆ తర్వాత మహారాష్ట్రలో విలాస్‌రావ్ దేశ్‌ముఖ్ ప్రభుత్వం సంక్షోభంలో ఉన్నప్పుడు అక్కడి ఎమ్మెల్యేలను బెంగళూరు రిసార్ట్‌లో ఉంచి క్యాంప్ రాజకీయాన్ని విజయవంతంగా నడిపారు. గాంధీ కుటుంబానికి అత్యంత నమ్మకస్తుడైన నాయకుడిగా కీర్తి గడించారు.

**విద్యార్థి దశ నుంచే కాంగ్రెస్**

డీకే శివకుమార్ తన విద్యార్థి దశ నుంచే కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగమైన నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ యూఐ) ద్వారా 1980ల్లో రాజకీయాల్లోకి వచ్చారు. అంటే దాదాపు 45 ఏళ్లుగా ఆయన కాంగ్రెస్ భావజాలంతోనే ప్రయాణిస్తున్నారు. 1985లో తొలిసారి సాతనూరు నియోజకవర్గం నుంచి జనతాదల్ నేత, మాజీ ప్రధాని హెచ్.డి. దేవెగౌడపై పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో తిరుగులేని శక్తిగా ఎదిగారు. ఇప్పటివరకు వరుసగా 8 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1989 తర్వాత రాజకీయంగా వెనక్కి తిరిగి చూసుకోలేదని అంటారు.

**వరుసగా 8 సార్లు ఎమ్మెల్యే**

తొలుత సాతనూరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన డీకే తర్వాత కనకపుర నియోజకవర్గానికి మారారు. 1989, 1994, 1999, 2004 ఎన్నికల్లో వరుసగా 4 సార్లు కనకపుర నుంచి గెలిచారు 1994లో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచి మళ్లీ కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చారు. నియోజకవర్గాల పునర్విభజన అనంతరం కనకపుర నియోజకవర్గానికి మారారు. ఇప్పుడూ అదే నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కనకపుర నుంచి 2008, 2013, 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా 4 సార్లు గెలిచారు. 2023 ఎన్నికల్లో ఆయన ఇక్కడి నుంచి ఏకంగా 1.22 లక్షల పైచిలుకు ఓట్ల రికార్డు మెజార్టీతో విజయం సాధించడం గమనార్హం.

## జగన్ పీఏ కేఎన్‌ఆర్ నివాసంలో సిట్ తనిఖీలు

- మొదటి పేజి తరువాయి

(పీఏ) కె.నాగేశ్వరరెడ్డి (కేఎన్‌ఆర్) నివాసంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) గురువారం తనిఖీలు చేపట్టింది. మద్యం లావాదేవీలకు సంబంధించి విజయవాడలోని ఆయన నివాసంలో అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు .మరోవైపు, సిట్ కార్యాలయంలో కేఎన్‌ఆర్‌ను అధికారులు విచారిస్తున్నారు. గురువారం ఉదయం 11 గంటల నుంచి ఆయనను ప్రశ్నిస్తున్నారు. బుధవారం కూడా కేఎన్‌ఆర్‌ను సిట్ అధికారులు దాదాపు 9.5 గంటల పాటు విచారించిన విషయం తెలిసిందే. విచారణలో ఆయన పొంతనలేని సమాధానాలు ఇస్తున్నట్లు సమాచారం.సిట్ దర్యాప్తులో కేఎన్‌ఆర్ ఆస్తులకు సంబంధించి కీలక విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఆయన భార్య శశికళ పేరిట తిరుపతి జిల్లాలో 10 ఎకరాల భూమి ఉన్నట్లు, ఆమె బ్యాంకు ఖాతాలో 2019-24 మధ్య సుమారు రూ. 19.86 కోట్లు జమ అయినట్లు అధికారులు గుర్తించినట్టు సమాచారం. వీటికి తోడు విజయ వాడలో ఒక కార్ షోరూంలో వాటా, హైదరాబాద్, తిరుపతి, బెంగళూరులో ఫ్లాట్లు, పలు జిల్లాల్లో ఆస్తులు ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి.సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన కేఎన్‌ఆర్, జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అనూహ్యంగా ఆస్తులు కూడబెట్టిన కోణంలో సిట్ దర్యాప్తు చేస్తోంది. ఒకవైపు విచారణ కొనసాగుతుండగానే, మరోవైపు నివాసంలో సోదాలు జరగడం ఈ కేసులో తీవ్రతను తెలియజేస్తోంది.

## జల వివాదాలు.. రాష్ట్రాలకు మోదీ కీలక సూచన

- మొదటి పేజి తరువాయి

ఆయా రాష్ట్రాల్లో రూ.30 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులపై ప్రధాని సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టుల అమలులో జాప్యం.. ఖర్చుల పెరుగుదలకు దారితీయడమే కాకుండా, పౌరులకు అవసరమైన సౌకర్యాలను సకాలంలో అందకుండా చేస్తుందని మోదీ వ్యాఖ్యానించినట్లు ప్రభుత్వం ఓ ప్రకటనలో వెల్లడించింది.నీటి భద్రత కోసం నదుల అనుసంధానం, జల సంరక్షణ, భూగర్భ జలాల పునరుజ్జీవం వంటి అంశాల్లో అవకాశాలను గుర్తించాలని రాష్ట్రాలకు మోదీ సూచించారు. 'స్వచ్ఛభారత్ మిషన్- అర్బన్ 2.0'ను కూడా సమీక్షించారు. నగరాల్లో రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్ల వినియోగాన్ని వేగవంతం చేయాల్సిన అవసరాన్ని చాటిచెప్పారు. కాల్వల వెంబడి, కాల్వలపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు మార్గాలనూ అన్వేషించాలని సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన మౌలిక సదుపాయాలను కూడా వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు.

# బాదంపప్పు బాగోతాలు - 6

### "నేనొచ్చేస్తున్నా... " అంటున్న సునీల్..!

- బాణాసంచా షాపుల రెన్యువల్స్‌కు లక్ష రూపాయల బేరం..?
- వసూళ్లలో బాదంపప్పు వాటా ఎంత..?
- నెలవారీ తడుపుడు ఎవరెవరికి చేరుతోంది..?
- విధుల కంటే వ్యక్తిగత వ్యవహారాలకే ప్రాధాన్యత..?
- "బుజ్జి" పేరుతో మొబైల్‌లో సేవ్ చేసిన వ్యక్తి ఎవరు..?
- డౌన్ పేమెంట్ చెల్లించిన వ్యక్తికి ప్రతిఫలం ఏమిటి..?
- మాన్యువల్ ఎఫ్ఎంసీ మంజూరులో అసలు కథ ఏంటి..?
- తహసీల్దార్ అధికార పరిధి ఎంత వరకు..?
- ఐదు లక్షల వ్యవహారంలో వాటాల పంపకం జరిగిందా..?
- అధికారుల మౌనం వెనుక కారణాలేమిటి..?

**ఎడిటర్, పెన్ పవర్ భీమవరం/తాడేపల్లిగూడెం మే 28:** తాడేపల్లిగూడెం పరిసర ప్రాంతాల్లో ఇప్పుడు మరోసారి చిలక్కొట్టుడు సునీల్ పేరు చర్చనీయాంశంగా మారిందనే ప్రచారం జరుగుతోంది. బాణాసంచా దుకాణాల లైసెన్స్ రెన్యువల్స్ వ్యవహారంలో భారీ మొత్తాల బేరసారాలు జరిగినట్లు స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.బాణాసంచా షాపులకు రెన్యువల్ చేయాలంటే అక్షరాలా లక్ష రూపాయల వరకు డిమాండ్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. అంటే మొత్తం 15 షాపు ల నుంచి అక్షరాల 15 లక్షలు..! అలాగే గత ఏడాది రెన్యూవల్ కోసం పది లక్షల వరకు కొట్టేశారని సమాచారం..! అయితే ఈ వ్యవహారంలో వసూలైన సొమ్ము ఎక్కడికి వెళు ్ంది..? ఇందులో ఎవరెవరికి వాటాలు చేరుతాయనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

స్థానిక వర్గాల కథనం ప్రకారం, ఈ వ్యవహారంలో కొంత మొత్తం నెలవారీగా కొందరు అధికారులకు చేరుతోందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇందులో నిజానిజాలు ఏంటి..? సంబంధిత అధికారులు స్పందిస్తారా..?

ఇదే సమయంలో విధులు నిర్వహించాల్సిన సమయంలోనే వి.ఆర్.ఓ బుజ్జితో సునీల్ సన్నిహితంగా వ్యవహరిస్తున్నాడనే ప్రచారం కూడా చర్చకు దారి తీసింది. తన మొబైల్ ఫోన్‌లో "బుజ్జి" పేరుతో సేవ్ చేసుకున్నట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది.

అలాగే ప్రస్తుతం సునీల్ వినియోగిస్తున్న కారుకు డౌన్ పేమెంట్ చెల్లించిన వ్యక్తికి ప్రతిఫలంగా ఎలాంటి సహాయం చేశాడు..? ఆ సహాయం అధికార పరిధిలో జరిగిందా..? లేక వ్యక్తిగత సంబంధాల కారణంగానా..? అనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి.

మరోవైపు మాన్యువల్ ఎఫ్.ఎం.సి మంజూరు చేసే విషయంలో తహసీల్దార్‌కు ఉన్న అధికారాలపై కూడా అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. చట్టబద్ధ ప్రక్రియలను పాటించారా..? లేక ప్రభావాలు పనిచేశాయా..? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

ఈ వ్యవహారంలో కొందరు అధికారులు, మధ్యవర్తులు, స్థానిక నాయకుల పేర్లు వినిపిస్తున్నప్పటికీ, సంబంధిత శాఖలు ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. చట్టాన్ని కాపాడాల్సిన అధికారులే లంచాల ఆరోపణల మధ్య నిలబడితే ప్రజలు న్యాయం కోసం ఎవరిని ఆశ్రయించాలి..? అర్హులైన వారికి అన్యాయం జరిగితే బాధ్యత ఎవరిది..? ప్రజల ఆస్తులకు, హక్కులకు భద్రత ఎక్కడ..? అనే ప్రశ్నలు ఇప్పుడు తాడేపల్లిగూడెం ప్రజల్లో చర్చకు దారి తీస్తున్నాయి.

**ఎపిసోడ్ - 16లో...**

**మున్సిపల్ కార్యాలయంలో కూడా బాదంపప్పు లింకులు ఉన్నాయా..?**

**మున్సిపల్ కార్యాలయంలో మరికొంతమంది లంచగొండి అధికారులు పెచ్చుమీరుతున్నారని సమాచారం.. నోటు లేనిదే... పేపర్ కదలని పరిస్థితి..?**

**కర్త కర్మ క్రియ గా త్రిమూర్తులు..? రానున్న ఎపిసోడ్ లలో వీరి బాగోతాలన్నీ ఆధారాలతో సహా... పాఠకుల ముందుకు..!**

**"పెన్ పవర్ ప్రశ్నించడం మన హక్కు"**

## యువతకు అవకాశాల వెల్లువ.. నైపుణ్యాలతో సిద్ధంగా ఉండండి

- మొదటి పేజి తరువాయి

లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మహానాడు సందర్భంగా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో "జెన్-జీ" యువతతో ఆయన ప్రత్యేకంగా ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యువత అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిస్తూ, రాష్ట్ర అభివృద్ధిపై ప్రభుత్వ దార్శనికతను వివరించారు.

**క్లస్టర్ విధానంతో పారిశ్రామిక ప్రగతి**

రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతం చేసేందుకు ప్రజా ప్రభుత్వం క్లస్టర్ ఆధారిత విధానంతో ముందుకు సాగుతోందని లోకేష్ తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 22 పారిశ్రామిక క్లస్టర్లను గుర్తించామని, డేటా, ఐటీ, క్వాంటం టెక్నాలజీ, రాయలసీమలో ఆటోమోటివ్, కర్నూలులో పునరుత్పాదక ఇంధన వనరుల వంటి రంగాల్లో ప్రత్యేక క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. దీనివల్ల ఒకేచోట ప్రధాన పరిశ్రమలతో పాటు, వాటికి అవసరమైన అనుబంధ పరిశ్రమలు, విడిభాగాల తయారీ యూనిట్లు ఏర్పాటవుతాయని, తద్వారా పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థ (ఎకోసిస్టమ్) నిర్మితమవుతుందని అన్నారు.

"రాష్ట్రానికి ఇప్పటివరకు రూ.23 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్, రిలయన్స్ వంటి దిగ్గజ సంస్థలు ముందుకొస్తున్నాయి. ఈ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలి" అని ఆయన సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పాఠ్యప్రణాళికలో మార్పులు తెచ్చి, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను యువతకు అందిస్తామన్నారు.ః

**సోషల్ మీడియా ఫేక్ కంటెంట్‌పై అప్రమత్తత అవసరం**

సోషల్ మీడియాలో వ్యాప్తి చెందే తప్పుడు సమాచారం పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని లోకేష్ హెచ్చరించారు. డీఎస్సీ విషయంలో ప్రతిపక్ష నేత నిరాధార ఆరోపణలు చేసి లక్షలాది మంది యువతను ఆందోళనకు గురిచేశారని విమర్శించారు. "మేం పారదర్శకంగా 150 రోజుల్లో డీఎస్సీ ప్రక్రియను పూర్తిచేశాం. సోషల్ మీడియాలో వచ్చే సమాచారాన్ని గుడ్డిగా నమ్మకుండా, వాస్తవాలను సరిచూసుకోవాలి," అని ఆయన యువతకు హితవు పలికారు.

## కాజీపేటలో రైళ్ల తయారీ యూనిట్ పూర్తి కావొచ్చింది

తెలంగాణ రాష్ట్రంలోని కాజీపేటలో రైళ్ల తయారీ యూనిట్ పూర్తి కావొచ్చిందని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. త్వరలో అక్కడ ఇంటర్ సిటీ రైళ్ల తయారీ ప్రారంభమవుతుందని అన్నారు. రానున్న ఐదేళ్లలో ఈ యూనిట్ 200 ఇంటర్ సిటీ రైళ్లను తయారు చేస్తుందని అన్నారు. కాజీపేట రైల్వే తయారీ యూనిట్‌పై ఆయన కీలక సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భం గా మాట్లాడుతూ, ఇక్కడ తయారయ్యే రైళ్లను దేశవ్యాప్తంగా స్వల్ప దూర ప్రయాణాల కోసం వినియోగించనున్నట్లు తెలిపారు. కొత్తగా అందుబాటులోకి వచ్చే ఇంటర్ సిటీ రైళ్లు ఆటోమేటిక్ డోర్ క్లోజింగ్, మెరుగైన వెంటిలేషన్‌తో రూపొందు తాయని అన్నారు. ప్రతి రైలులో 20 కోచ్‌లు ఉంటాయని అన్నారు.గంటకు 130 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా రైళ్లను తయారు చేస్తున్నట్లు చెప్పారు. ఈ రైళ్లలో రీజనరేటివ్ బ్రేకింగ్ ఉంటుందని అన్నారు. రైలు బ్రేకులు వేసినప్పుడు ఉత్పత్తి అయిన విద్యుత్‌ను తిరిగి గ్రిడ్‌లోకి పంపే ఆధునాతన పరిజ్ఞానంతో తయారు చేస్తున్నామని అన్నారు.

## ఎకరం రూ.237 కోట్లు..
## రాయదుర్గంలో రికార్డు ధర

- మొదటి పేజి తరువాయి

ఈ క్రమంలో టీజీఐఐసీ భూముల వేలానికి అనూహ్య స్పందన లభించింది.ఈ వేలంలో భూమిని గౌర వెంచర్స్ దక్కించుకుంది. గత సంవత్సరం అక్టోబర్ నెలలో ఇదే ప్రాంతంలో ఎకరం ధర రూ.177 కోట్లు పలికిన విషయం తెలిసిందే. ఆరోజు 7 ఎకరాలకు రూ.1,357.59 కోట్లు వచ్చింది.టీజీఐఐసీ వేలం వేసే భూములు మంచి డిమాండ్ ఉంటోంది. సర్వే నెంబర్ 83/1లోని ప్లాట్ 1ఏ, 1ఎఫ్‌లోని 6.29 ఎకరాలు, ప్లాట్ నెంబర్ పీ4లోని 5.09 ఎకరాలు సహా మొత్తం 11.38 ఎకరాల భూమి వేలానికి నోటిఫికేషన్ వచ్చింది. ఎకరాకు రూ.139 కోట్ల ధరను నిర్ధారించారు. ఈ వేలం ద్వారా రూ.2 వేల కోట్లకు పైగా ఆదాయం వస్తుందని టీజీఐఐసీ అంచనా వేస్తోంది. ప్లాట్ నెంబర్ పీ4లోని భూములకు జూన్ 1న ఆన్ లైన్ లో వేలం నిర్వహించనున్నారు.

## సీఎం పదవికి రాజీనామా చేశాను...

- మొదటి పేజి తరువాయి

లోక్‌భవన్‌కు వెళ్లిన ఆయన, తన రాజీనామా పత్రాన్ని గవర్నర్ కార్యాలయంలో అందజేశారు. గవర్నర్ అందుబాటులో లేకపోవడంతో, ఆయన ప్రత్యేక కార్యదర్శికి రాజీనామా పత్రాన్ని సమర్పించినట్లు సిద్ధరామయ్య స్వయంగా వెల్లడించారు. అనంతరం డీకే శివకుమార్‌తో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ అధిష్ఠానం సూచనల మేరకే తాను రాజీనామా చేసినట్లు స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా సిద్ధరామయ్య కొంత భావోద్వేగానికి గురయ్యారు. కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయానికి తాను కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. 2006లో కాంగ్రెస్ పార్టీలో చేరానని, అప్పటి నుంచి పార్టీ తనను ఎంతో ఆదరించిందని గుర్తుచేసుకున్నారు. మంత్రిగా, రెండుసార్లు సీఎంగా, ప్రతిపక్ష నేతగా తనకు అనేక అవకాశాలు ఇచ్చిందని తెలిపారు. ఏడు కోట్ల కన్నడ ప్రజలకు సేవ చేసే భాగ్యం దక్కడం అదృష్టమన్నారు. తాను ముఖ్యమంత్రి అవుతానని కలలో కూడా అనుకోలేదని సిద్ధరామయ్య అన్నారు. తన కుటుంబంలో ఎవరికీ రాజకీయ నేపథ్యం లేదని, తాను గ్రామీణ జీవితం నుంచి వచ్చానని, పొరపాటున రాజకీయాల్లోకి అడుగుపెట్టానని వ్యాఖ్యానించారు.తన రాజకీయ జీవితంలో సహకరించిన ప్రతీ ఒక్కరికీ, ముఖ్యంగా తనకు సీఎం అయ్యే అవకాశం కల్పించిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రిగా మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నించానని చెప్పారు. సామాజిక న్యాయం, సమానత్వాన్ని తాను బలంగా నమ్ముతానని, సమాజంలో అసమానతలు తొలగిపోయి అందరికీ సమాన అవకాశాలు దక్కాలన్నదే తన ఆకాంక్ష అని సిద్ధరామయ్య పేర్కొన్నారు. తన రాజీనామాను గవర్నర్ ఆమోదిస్తారనే విశ్వాసం తనకుందని ఆయన తెలిపారు.

## అన్న క్యాంటీన్లను ఎత్తివేయొద్దని అసెంబ్లీ సాక్షిగా చెప్పినా జగన్ వినలేదు

- మొదటి పేజి తరువాయి

24 నెలల కూటమి పాలనలో రాష్ట్రానికి రూ. 24 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని తెలిపారు. పేదలకు రూ. 5కే కడుపు నింపే అన్న క్యాంటీన్లను ఎత్తివేయొద్దని అసెంబ్లీ సాక్షిగా చెప్పినా.. ఆనాడు జగన్ వినిపించుకోలేదని అచ్చెన్న విమర్శించారు. అన్న క్యాంటీన్లను తొలగించారని దుయ్యబట్టారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణాలు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. ప్రాంతాల మధ్య, ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకే జగన్ మూడు రాజధానులు అన్నారని విమర్శించారు. మూడు ప్రాంతాల్లోనూ ఎన్నికల్లో జగన్ కు ఎదురుదెబ్బ తగిలిందని ఎద్దేవా చేశారు.

2014-19 మధ్య కాలంలో టీడీపీ హయాంలో ఏపీలో ఎంతో అభివృద్ధి జరిగిందని... కానీ దాన్ని మనం చెప్పుకోలేదని అచ్చెన్న అన్నారు. అదే సమయంలో జగన్ చెప్పిన అబద్ధాలను ప్రజలు నమ్మడంతో 2019లో టీడీపీకి నష్టం జరిగిందని చెప్పారు. ఈసారి ప్రజలకు అలాంటి ఛాన్స్ ఇవ్వొద్దని... మన ప్రభుత్వం చేసిన మంచి పనులను, అభివృద్ధిని ప్రజలకు వివరించి వారిని చైతన్యపరచాలని అన్నారు. రాష్ట్రంలో మరోసారి వైసీపీ అధికారంలోకి రాకుండా పాతిపెడదామని చెప్పారు.

## న్యాయవ్యవస్థలోనూ అవినీతి ఉంది

- మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా న్యాయవ్యవస్థపై కోర్టు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.

న్యాయమూర్తులను పవిత్ర గోవులుగా భావించకూడదు.. న్యాయవ్యవస్థలో అవినీతి ఉందనేది పచ్చి నిజం అంటూ జస్టిస్ జి.ఆర్. స్వామినాథన్, జస్టిస్ వి. లక్ష్మీనారాయణన్‌లతో కూడిన ధర్మాసనం తెలిపింది. గతంలోనూ, ఇప్పుడు కూడా అవినీతిపరులైన న్యాయమూర్తులు ఉన్నారని.. తమకు కూడా అటువంటి ఉదంతాలు తారసపడ్డాయని న్యాయస్థానం అంగీకరించింది. అయితే అలాంటి వారిని మద్రాస్ హైకోర్టు ఫుల్ కోర్ట్ క్రమం తప్పకుండా పదవి నుండి తొలగిస్తూ, నిరంతర నిఘా ఉంచుతోందని స్పష్టం చేసింది. అంతేకాదు, న్యాయవాదుల సంఘంలోని కొందరి సహకారం లేకుండా ఈ అవినీతి జరగదని కోర్టు అభిప్రాయపడింది.కళాత్మక స్వేచ్ఛ గురించి ప్రస్తావిస్తూ.. సామాన్య ప్రజల నిర్మొహమాటమైన విమర్శలను సైతం గౌరవప్రదంగా ఎదుర్కొనేలా న్యాయవ్యవస్థ ఉండాలని ధర్మాసనం తెలిపింది. సినిమాలో ఒక కల్పిత కోర్టులోని పాత్రలను అవినీతిపరులుగా చూపించినంత మాత్రాన, అది మొత్తం వ్యవస్థను కించపరిచినట్లు కాదని స్పష్టం చేసింది.తమిళ సినిమాల్లో విషయాలను కాస్త నాటకీయంగా, అతిశయోక్తిగా చూపించడం సర్వసాధారణమని.. అది ఒక కళాకారుడి భావప్రకటనా స్వేచ్ఛ కిందకే వస్తుందని కోర్టు పేర్కొంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఎ) ప్రకారం పౌరులకు తమ అభిప్రాయాలను మాటలు, రాతలు లేదా చిత్రాల ద్వారా వ్యక్తపరిచే హక్కు ఉందని గుర్తు చేసింది.చివరగా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (జదీఖీజ) ఇప్పటికే ఈ సినిమాకు అనుమతి ఇచ్చిందని.. కాబట్టి సృజనాత్మకతను అణచివేసేలా సినిమాను నిషేధించడానికి లేదా నియంత్రించడానికి ఎలాంటి ఆధారం లేదని చెబుతూ పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది.

## మహానాడు సంచలన రికార్డు సృష్టించింది

- మొదటి పేజి తరువాయి

చేయించుకున్నారని తెలిపారు. మహానాడులో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ ఆయన ఈ వివరాలను వెల్లడించారు.

పార్టీలో ఎప్పటికప్పుడు సంస్కరణలను తీసుకురావాల్సిన అవసరం ఉందని లోకేశ్ అన్నారు. ఎన్టీఆర్ కాలం నుంచే ఎప్పటికప్పుడు మార్పులు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. సిద్ధాంత పరంగానే తాము సంస్కరణలు తీసుకొస్తున్నామని... ఎన్నికల కోసం కాదని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఇప్పటి నుంచే మహిళా నాయకత్వాన్ని తయారు చేస్తామని వెల్లడించారు. జెన్ జీ యువత ఏం ఆశిస్తుందో ఆలోచించి దానికి అనుగుణంగా ముందుకు వెళ్లాల్సి ఉందని చెప్పారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు టీడీపీ సిద్ధంగా ఉందని లోకేశ్ తెలిపారు. జగన్ మాదిరి తాము ఏకపక్షంగా ఏకగ్రీవాలు చేసుకోబోమని చెప్పారు. టీడీపీ ప్రజాస్వామ్యబద్ధంగానే ముందుకు సాగుతుందని అన్నారు. జగన్ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ల పేపర్లను లాక్కుని ఎలాంటి అరాచకాలకు పాల్పడ్డారో అందరం చూశామని చెప్పారు. డీఎస్సీపై జగన్ వేయించిన కేసులన్నింటినీ కోర్టు కొట్టివేసిందని తెలిపారు.

జగన్ తన కుటుంబ చరిత్రను తానే తవ్వి తీయించారని లోకేశ్ ఎద్దేవా చేశారు. రాజారెడ్డి అరాచకాలు, బైరైటీస్ గనుల కోసం చేసిన హత్యలు అన్నింటినీ ప్రజలకు తెలియజేసిన ఘనత జగన్ దేనని అన్నారు.

## యాళ్ళ జగదీష్ పుట్టినరోజు సందర్భంగా గవిరెడ్డి గురునాధ్ అన్నదాన కార్యక్రమం

**శంఖవరం /రౌతులపూడి పెన్ పవర్ మే 28:-** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం సీబీఎన్ ఆర్మీ కో-ఆర్డినేటర్ యాళ్ళ జగదీశ్ పుట్టినరోజు సందర్భంగా రౌతులపూడిలో యాచకులు మరియు పేదలకు భోజన వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సేవా కార్యక్రమాన్ని ప్రత్తిపాడు నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు ఴ కాకినాడ పార్లమెంట్ ఎక్స్-అఫిషియో మెంబర్ గవిరెడ్డి గురునాధ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మా అభిమాన నేత యాళ్ల జగదీష్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమం లో రౌతులపూడి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ స్థాయిలో పాల్గొన్నారు.




# పెన్ పవర్
కాకినాడ
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా


# కాకినాడ కలెక్టరేట్‌లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు





### తెలుగు జాతి గర్వించదగ్గ మహానాయకుడు ఎన్టీఆర్ : కలెక్టర్ హరేంధిర ప్రసాద్

**కాకినాడ, పెన్ పవర్,మే 28:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, మహానటుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) జయంతి వేడుకలను గురువారం కాకినాడ కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ పర్యాటక, సెట్రాజ్ శాఖల అధికారులతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ, పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. రెవెన్యూ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి, తాలూకా వ్యవస్థ స్థానంలో మండల వ్యవస్థను ప్రవేశపెట్టి పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేశారని పేర్కొన్నారు.ఎన్టీఆర్ తీసుకువచ్చిన సంస్కరణల ఫలితంగానే నేడు రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు.ప్రజలందరూ ఎన్టీఆర్ ఆశయాలను సాకారం చేసే దిశగా కృషి చేయాలని, స్వర్ణాంధ్ర సాధన కోసం ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు అధికారులు అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబం పేదరికం నుంచి బయటపడేలా రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దాలని అన్నారు.జేసీ అపూర్వ భరత్ మాట్లాడుతూ,ఎన్టీఆర్ తెలుగు జాతి గర్వించదగ్గ మహానాయకుడని పేర్కొన్నారు. వెండితెరపై నటుడిగా, దర్శకుడిగా విశిష్ట ప్రస్థానం సాగించి కోట్లాది మంది అభిమానాన్ని సంపాదించారని గుర్తుచేశారు. శ్రీకృష్ణుడు,శ్రీరాముడు,కర్ణుడు వంటి పురాణ పాత్రలకు ప్రాణం పోసిన మహానటుడిగా చలనచిత్ర రంగంలో చెరగని ముద్రవేశారని తెలిపారు. రాజకీయ రంగంలో కూడా ఎన్టీఆర్ సరికొత్త చరిత్ర సృష్టించారని, 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించి స్వల్పకాలంలోనే అధికారంలోకి వచ్చి నాలుగు పర్యాయాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా సేవలందించారని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం సమర్థ పరిపాలన అందించిన నాయకుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని జేసీ కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, పెద్దాపురం ఇన్‌చార్జి ఆర్డీవో ఎన్. శ్రీధర్, సెట్రాజ్ సీఈవో కాశీవిశ్వేశ్వరరావు, అసిస్టెంట్ టూరిజం అధికారి వి. త్రిమూర్తులు,జెడ్పీ ఏవో ఎం.బజ్జిబాబు, కలెక్టరేట్ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**ఆలమూరు, పెన్ పవర్,మే 29;**తెలుగు ప్రజల గుండెల్లో నందమూరి తారకరామారావు మ చిరస్మరణీయుడుగా ఉంటాడని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రమైన ఆలమూరులో దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఈదల సత్తిబాబు, గ్రామ అధ్యక్షుడు ఈదల రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు, కార్యకర్తలు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించిన మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు. “సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు” అనే సిద్ధాంతంతో రాజకీయాలకు కొత్త అర్థం చెప్పిన యుగ పురుషుడిగా ఎన్టీఆర్ చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారని పేర్కొన్నారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ స్థాయిలో చాటిచెప్పిన రాజకీయ దురంధరుడిగా ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు వంటిపల్లి పాపారావు, ఆలమూరు సొసైటీ అధ్యక్షుడు వంటిపల్లి సతీష్, ఈదల నల్లబాబు, రామానుజుల శేషగిరిరావు, కేతా రాంబాబు,నెక్కంటి ప్రసాద్,బొబ్బా రాంబాబు,గంగుల వీరబాబు, వంటపాటి అర్జున్, చీపురుపల్లి గణేష్, నెల్లి చిన్న, సాలి సత్యనారాయణ, లంక వినయ్, మహిళా నాయకురాళ్లు గంగుల నాగజ్యోతి, బొమ్మ భవాని తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని మహానేతకు ఘన నివాళులర్పించారు.

## కిర్లంపూడిలో ఘనంగా బక్రీద్ వేడుకలు



**కిర్లంపూడి,పెన్ పవర్,మే 28:**కాకినాడ జిల్లా మండల కేంద్రమైన కిర్లంపూడి మదీనా జామియా మసీదులో బక్రీద్ వేడుకలు గురువారం ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. కిర్లంపూడి మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న ముస్లిం సోదరులు మండల కేంద్రమైన కిర్లంపూడి మదీనా జామియా మసీదుకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మసీదు గురువు షంషుల్ హాక్ బక్రీద్ పండగ విశిష్టతను వివరించడమే కాకుండా, ముస్లిం సోదరులు నమాజ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ ప్రెసిడెంట్ మహమ్మద్ షాబుద్దీన్, ముస్లిం పెద్దలు మహమ్మద్ ఖయ్యూం భాషా,షేక్ ఇబ్రహీం(ఐ జి ) షేక్ అహ్మద్, షేక్ బషీర్, షేక్ కాలేషా పలువురు కమిటీ సభ్యులతో పాటు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



## ర్యాలిలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు -- మహానాడులో టీడీపీ శ్రేణుల సందడి





### డిజిటల్ మహానాడులో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు -- ఎన్టీఆర్ ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపు

**ఆత్రేయపురం పెన్ పవర్ మే 28:**ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలు గురువారం మహానాడు వేదికగా కొత్తపేట నియోజకవర్గంలోని 10 క్లస్టర్లలో ఘనంగా నిర్వహించారు. ర్యాలి గ్రామంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి క్లస్టర్ ఇంచార్జ్ కరుటూరు నరసింహారావు, కాయల జగన్నాథం, గ్రామ అధ్యక్షుడు పెండెం వెంకన్న పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు, సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై డిజిటల్ మహానాడు ప్రసంగాలను వీక్షించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులను సన్మానించి గౌరవించారు. పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పర్యవేక్షణలో మహానాడు విజయవంతంగా నిర్వహించడం పట్ల కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ 44 ఏళ్ల రాజకీయ ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా కార్యకర్తల అంకితభావంతోనే పార్టీ బలంగా నిలిచిందన్నారు. సమాజమే దేవాలయం, పేద ప్రజలే దేవుళ్లు అనేది టీడీపీ సిద్ధాంతమని పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో కొత్తపేట నియోజకవర్గంలో 56,479 ఓట్ల భారీ మెజారిటీ రావడం కార్యకర్తల కృషి ఫలితమేనని తెలిపారు. సుశిక్షితులైన కార్యకర్తలే పార్టీకి శ్రీరామరక్ష అని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు


01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి


## కొత్తపేట గోశాలలో ఈఓ నల్లం సూర్య చక్రధరరావు ఆకస్మిక తనిఖీ





### గోపాలబాలలతో ముఖాముఖి -- గోవుల సంరక్షణపై ప్రత్యేక ఆరా

**అన్నవరం మే 28 పెన్ పవర్**
కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానానికి సంబంధించి కొత్తపేటలో ఉన్న గోశాలను దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈఓ) నల్లం సూర్య చక్రధరరావు గురువారం ఆకస్మికంగా సందర్శించారు.

గోశాల ప్రాంగణమంతా కలియతిరిగిన ఈఓ సూర్య చక్రధరరావు , అక్కడ ఉన్న గోవుల ఆరోగ్య పరిస్థితిని, వాటికి అందిస్తున్న పశుగ్రాసం, తాగునీరు మరియు వైద్య సదుపాయాలను స్వయంగా పరిశీలించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా గోవులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా గోశాలలో నిరంతరం సేవలందిస్తున్న గోపాలబాలలతో ఈఓ నల్లం సూర్య చక్రధరరావు ప్రత్యేకంగా మాట్లాడారు. వారి విధులు, క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న సమస్యలు, ఆవుల సంరక్షణలో తీసుకుంటున్న రోజువారీ జాగ్రత్తల గురించి అడిగి తెలుసుకున్నారు. స్వామివారి సేవతో సమానమైన గోసేవలో నిమగ్నమైన గోపాలబాలల శ్రమను ఆయన అభినందించారు.
అనంతరం ఈఓ నల్లశీ సూర్య చక్రధరరావు మాట్లాడుతూ.. గోమాతలను అత్యంత పవిత్రంగా చూసుకోవడం మన అందరి బాధ్యతని, గోశాల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. పరిసరాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని, గోవులకు పౌష్టికాహారం సకాలంలో అందేలా చూడాలని సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ పర్యటనలో దేవస్థానం గోశాల సూపరింటెండెంట్, సిబ్బంది పాల్గొన్నారు.

## సేవాభావానికి ప్రతిష్టాత్మక గౌరవం

- మెర్ల గోపాలస్వామికి ఎన్టీఆర్ సేవరత్న నంది పురస్కారం
- రైతు సమస్యల పరిష్కారంలో నిరంతర కృషికి గుర్తింపు.





**ఆలమూరు, పెన్ పవర్,మే 28;**ప్రజాసేవను లక్ష్యంగా తీసుకుని రాజకీయ రంగంలో ఎన్నో బాధ్యతలు నిర్వర్తిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్న డీసీ చైర్మన్ మెర్ల గోపాలస్వామికి అరుదైన గౌరవం దక్కింది. దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు 103వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని శ్రీత్యాగరాయ గాన సభలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయనకు ప్రతిష్టాత్మక "ఎన్టీఆర్ సేవరత్న నంది పురస్కారం" ప్రదానం చేశారు. సమాజంలోని వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న ప్రతిభావంతులను గుర్తించి ప్రతి ఏడాది ఈ పురస్కారాలను అందజేస్తుండగా, ఈసారి రాజకీయ, ప్రజాసేవా రంగంలో మెర్ల గోపాలస్వామి అందించిన సేవలకు గాను ఈ గౌరవం దక్కడం ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రస్తుతం డీసీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న గోపాలస్వామి రైతు సంక్షేమాన్ని ప్రధాన ధ్యేయంగా తీసుకుని సాగునీటి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారు. కాలువల నిర్వహణ, నీటి పంపిణీ, సాగునీటి అందుబాటు వంటి అంశాల్లో రైతులు ఎదుర్కొనే సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గాలు చూపడంలో ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు. గ్రామాల వారీగా పర్యటిస్తూ రైతుల సమస్యలను నేరుగా తెలుసుకుని స్పందించడం ఆయన సేవా దృక్పథానికి నిదర్శనంగా నిలుస్తోంది. అలాగే ప్రజలతో మమేకమై అందరికీ అందుబాటులో ఉండే నాయకుడిగా గోపాలస్వామి ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. సామాన్య ప్రజల సమస్యలపై వెంటనే స్పందిస్తూ సేవాభావంతో ముందుకు సాగుతున్న ఆయనకు ఈ పురస్కారం రావడం పట్ల మండలంలోని రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి హర్యానా రాష్ట్ర మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నేత డాక్టర్ ఎస్. మధుసూదనాచారి, తదితర ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారి చేతుల మీదుగానే మెర్ల గోపాలస్వామి ఈ ప్రతిష్టాత్మక పురస్కారం అందుకోవడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## ర్యాలి గ్రామంలో ఘనంగా ఈదుల్ అజహా వేడుకలు



**ఆత్రేయపురం పెన్ పవర్ మే 28:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో ఈదుల్ అజహా (బక్రీద్) పండుగను ముస్లిం సోదరులు గురువారం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ప్రార్థించారు.మస్జీదు ప్రెసిడెంట్ ఇమామ్ షేక్ వలియా మాట్లాడుతూ, హజ్రత్ ఇబ్రహీం అలైహిస్సలాం వారి త్యాగనిరతికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటారని తెలిపారు. అల్లాహ్ ఆజ్ఞకు లోబడి తన కుమారుడు ఇస్మాయిల్ అలైహిస్సలాంను త్యాగం చేయడానికి సిద్ధమైన సంఘటనను స్మరించుకుంటూ ఈదుల్ అజహా పండుగను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు.

ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది స్త్రీ, పురుషులు, చిన్నారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఘోసే ఆడమ్ షరీఫ్, బాబ్జీ, నభీ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 20న జరిగే సభ విజయవంతం చేయండి




**జగ్గంపేట, పెన్ పవర్, మే 28:** జూన్ 20వ తేదీన జగ్గంపేట మండలంలో రామవరం రంగవల్లి నగర్ లో స్వాతంత్ర్య సమరయోధులు విప్లవ వీరులు అల్లూరి సీతారామరాజు, షహిద్ భగత్ సింగ్ మరియు విప్లవ యోధురాలు కామ్రేడ్ రంగవల్లి అక్కల విగ్రహాల ఆవిష్కరణ, సభ మరియు ప్రదర్శనను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం రంగవల్లి నగర్ లో కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, విప్లవ వీరుడు షహిద్ భగత్ సింగ్, సిపిఐ (ఎంఎల్) జనశక్తి నాయకులు రంగవల్లి అక్కల విగ్రహాలను ఏపీఆర్సిఎస్, ఏఐఎఫ్టీయు, పి డి యస్ యు (విజృంభణ), పిఓడబ్ల్యూ (స్త్రీ విముక్తి) ఆధ్వర్యంలో రామవరం పంచాయతీ పరిధిలో పార్టీ పోరాడి సాధించిన రంగవల్లి నగర్ లో ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి బి రమేష్, పిడిఎస్యు విజృంభణ రాష్ట్ర కన్వీనర్ కే సతీష్, పిఓడబ్ల్యూ స్త్రీ విముక్తి నాయకురాలు కొండేపూడి మంగయమ్మ, రంగవల్లి నగర్ నాయకులు డాన్ శ్రీను, సోమరాజు, శ్రావణి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# కాట్రావులపల్లిలో ఘనంగా ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు

**జగ్గంపేట, పెన్ పవర్, మే 28:** జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ డాక్టర్ నందమూరి తారకరామారావు 103వ జయంతి వేడుకలను గ్రామ టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాట్రావులపల్లి టీడీపీ అధ్యక్షుడు ముసిరెడ్డి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముసిరెడ్డి నాగేశ్వరరావు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం టీడీపీని స్థాపించి అతి తక్కువ కాలంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టిన యుగపురుషుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. అనంతరం జగ్గంపేట క్షత్రియ పరిషత్‌లో జరుగుతున్న డిజిటల్ మహానాడుకు భారీ బైక్ ర్యాలీగా నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో సుంకర సీతారామయ్య, కంటే రామారావు, బిక్కిన బాబి, ఏలేటి సత్తిబాబు, వేలేటి ప్రసాద్, శివకోటి బాబ్జి, మారిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## మురారిలో ఘనంగా డిజిటల్ మహానాడు







**గండేపల్లి,పెన్ పవర్,మే,28:**గండేపల్లి మండలం మురారిలో గండేపల్లి క్లస్టర్ ఇంచార్జి జాస్తి వసంత్ ఆధ్వర్యంలో డిజిటల్ మహానాడు నిర్వహించారు.

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు 2026 కార్యక్రమంలో భాగంగా గండేపల్లి మండలం మురారి గ్రామంలో డిజిటల్ మహానాడు అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో టిడిపి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్, క్లస్టర్ ఇన్చార్జ్ జాస్తి వసంత్ పోతుల మోహన్రావు మాట్లాడుతూ ఇంధన పొదుపు లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా 1883 క్లస్టర్లలో డిజిటల్ మహానాడు నిర్వహిస్తున్నామని తెలిపారు. జగ్గంపేట నియోజకవర్గంలోనే 12 క్లస్టర్లలో ఈ కార్యక్రమం విజయవంతంగా సాగుతోందని పేర్కొన్నారు. వాహనాల రాకపోకలు తగ్గినప్పటికీ కార్యకర్తల్లో ఉత్సాహం ఏమాత్రం తగ్గలేదని, డిజిటల్ విధానం ద్వారా ఇంధనంతో పాటు సమయం, వ్యయం కూడా ఆదా అవుతోందని వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ఇంత మహా వైభవంగా జరగడానికి మండల టిడిపి నాయకులు మురారి గ్రామ పెద్దలు మరియు యువత వాలంటీర్ గా సహకరించారన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహానాయకుడు ఎన్టీఆర్ : జెడ్పీ సీఈవో



**కాకినాడ, పెన్ పవర్,మే 28:** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా గురువారం జిల్లా ప్రజా పరిషత్ మీటింగ్ హాల్లో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు.జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జెడ్పీ సీఈవో మాట్లాడుతూ, తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచ నలుమూలలకు విస్తరింపజేసి తెలుగువారి ఉన్నతి కోసం ఎన్టీఆర్ విశేష కృషి చేశారని కొనియాడారు. మద్రాసులో ఉన్న ఫిల్మ్ చాంబర్‌ను హైదరాబాద్‌కు తీసుకురావడంలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. హైదరాబాద్‌లో ఒకప్పుడు తెలుగు పదం కూడా కనిపించని పరిస్థితుల్లో, ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజుల్లోనే అన్ని లేఖలు, ఫ్లెక్సీలు, బోర్డులపై తెలుగు అక్షరాలు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు. తెలుగు భాష, సంస్కృతి పరిరక్షణకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ పరిపాలనాధికారులు, సిబ్బంది పాల్గొని ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించారు.

## నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్

హెల్మెట్ ప్రాధాన్యతపై ట్రాఫిక్ పోలీసుల అవగాహన కార్యక్రమం






**కాకినాడ, పెన్ పవర్,మే 28:** కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదేశాల మేరకు ట్రాఫిక్-1 పోలీస్ స్టేషన్ పరిధిలో నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహన దారులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. కాకినాడ టౌన్‌లోని కల్పనా సెంటర్ వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిని ఆపి వెంటనే నెంబర్ ప్లేట్ బిగించేలా చర్యలు తీసుకుని, కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. "హెల్మెట్ ధరించి ప్రయాణిస్తే – – అది మీ ప్రాణాలను కాపాడుతుంది" అనే నినాదంతో ద్విచక్ర వాహనదారులకు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులకు రూ.1000 జరిమానా విధించడానికి బదులుగా,వారికి కొత్త హెల్మెట్లు కొనిపించి స్వయంగా ధరింపజేసి రోడ్డు భద్రతపై చైతన్యం కల్పించడం విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు మాట్లాడుతూ,ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం వల్లే ఎక్కువగా ప్రాణాంతక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.అలాగే ట్రిపుల్ రైడింగ్,సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం,మైనర్లు వాహనాలు నడపడం, బైక్ స్టంట్స్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు.రాష్ అండ్ నెగ్లిజెంట్ డ్రైవింగ్ కారణంగా రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు.రెడ్ సిగ్నల్ పడినప్పుడు స్టాప్ లైన్ వెనుక వాహనాలు ఆపాలని,ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద నిబంధనలు ఉల్లంఘించిన వారికి ఆటోమేటిక్ ఫైన్ జనరేషన్ సిస్టమ్ ద్వారా ఈ-చలానాలు జారీ అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్-1 ఇన్‌స్పెక్టర్ ఎన్. రమేష్‌తో పాటు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసు కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు



**కాకినాడ, పెన్ పవర్,మే 28:** కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మహానటుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఎస్. శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ, తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన ఎన్టీఆర్ రాజకీయ, సినీ రంగాల్లో సృష్టించిన చరిత్ర చిరస్మరణీయమని కొనియాడారు. ప్రజాసేవ పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని, తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాకినాడ ఎస్బీ డీఎస్పీ కె.వి.వి. సత్యనారాయణ, ఏఆర్ డీఎస్పీ వి.జి. శ్రీహరిరావు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, పోలీసు సిబ్బంది పాల్గొని ఎన్టీఆర్‌కు నివాళులు అర్పించారు.

# అన్న ఎన్టీఆర్ ఆశయాలే టీడీపీకి మార్గదర్శకం





**జయంతి సందర్భంగా జీజీహెచ్ వద్ద ఘన అన్నదాన కార్యక్రమం**

**కాకినాడ, పెన్ పవర్,మే28:**దేశ రాజకీయ చరిత్రలో రాజకీయాలకు సరికొత్త అర్థం చెప్పిన మహానాయకుడు, తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో కాకినాడ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ (జీజీహెచ్) వద్ద ఉన్న నందమూరి బసవతారక రామారావు బస్ షెల్టర్ ప్రాంగణంలో పేదలకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, సీనియర్ నాయకులు చిక్కాల రామచంద్రరావు స్వయంగా భోజనం వడ్డించి సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ, "సమాజమే దేవాలయం -- ప్రజలే దేవుళ్లు" అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించిన మహోన్నత వ్యక్తి అన్న ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి తెలుగుదేశం కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు.సీనియర్ నాయకులు చిక్కాల రామచంద్రరావు మాట్లాడుతూ, ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలన్నదే అన్న ఎన్టీఆర్ ఆశయమని, అదే బాటలో నేడు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పాలన అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, ఎండీ అన్సర్, గెద్దం పూర్ణ చంద్రశేఖర్, అశ్రీఫ్ అలీ, దొరబాబు, చిట్టిబాబు, సేరు నాగార్జున, బాబి తదితరులు పాల్గొన్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## కిర్లంపూడిలో డిజిటల్ మహానాడులో ఘనంగా నందమూరి జయంతి వేడుకలు.

-ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన టిడిపి నాయకులు.
-టీడీపీ శ్రేణులతో కళకళలాడిన తోట గోపాలకృష్ణ కళ్యాణమండపం.





**కిర్లంపూడి,పెన్ పవర్, మే 28**:మండలంలోని క్లస్టర్ 11 పరిధిలో కుర్ల చినబాబు అధ్యక్షతన 2 వ రోజు నిర్వహించిన టిడిపి డిజిటల్ మహానాడు లైవ్ వీక్షణ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా విశ్వవిఖ్యాత నటసార్వభౌమ తెలుగు సినీఖ్యాతిని దశ దిశలా చాటి చెప్పిన మహనీయుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ఆదేశాల మేరకు కిర్లంపూడి క్లస్టర్--11 ఇంఛార్జ్ కుర్ల చినబాబు ఆధ్వర్యంలో క్లస్టర్ పరిధిలోని పలువురు టిడిపి నాయకులు ఆధ్వర్యంలో తోట గోపాలకృష్ణ కళ్యాణమండపంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ పేదలకు కూడు,గూడు,గుడ్డ అందించాలనే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీని స్థాపించడమే కాకుండా, అనతి కాలంలోనే ముఖ్యమంత్రి పదవిని చేపట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పలు ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజా హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి నందమూరి తారకరామారావు అన్నారు. అన్న నందమూరి స్థాపించిన తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త అంకుటిత దీక్షతో పనిచేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. మహానాడు ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించేందుకు భారీ సంఖ్యలో తరలిరావడంతో తోట గోపాలకృష్ణ కళ్యాణమండపం టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులతో కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్య నిర్వహణ కార్యదర్శి చదరం చంటిబాబు, సీనియర్ టిడిపి నాయకులు తూము కుమార్, గుడాల రాంబాబు, కాళ్ళ వెంకటేష్, గౌతు చినబాబు, తూము శ్రీరామమూర్తి,ఆళ్ల బాబులు, గండే చినకాశీ,గండే చినరాజు,బేతాళ బాబ్జి,ఇంటి చెల్లారావు, కాకిలేటి జయబాబు, కందా సత్యనందం, నంది బాలకృష్ణ, కాకిలేటి రాయుడు,మద్దాల మణికంఠ స్వామి, శరకణం వీరబాబు, పెంటకోట శివ, బొడ్డేటి లోవ తదితరులు పాల్గొన్నారు.భూపాలపట్నం క్లస్టర్ 12 పరిధిలో క్లస్టర్ ఇంచార్జ్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంరెడ్డి కాశీబాబు ఆధ్వర్యంలోను,బూరుగుపూడి క్లస్టర్ 10 పరిధిలో క్లస్టర్ ఇంచార్జ్ పాఠంశెట్టి మురళీకృష్ణ ఆధ్వర్యంలో డిజిటల్ టిడిపి మహానాడును ఘనంగా నిర్వహించారు.

## రాష్ట్ర దశ దిశ మార్చిన యుగపురుషుడు ఎన్టీఆర్





**మహానాడు వేడుకల్లో ఎన్టీఆర్‌కు ఘన నివాళులు**

**రెండవ రోజు మహానాడులో ఎమ్మెల్యే బండారు**

**ఆలమూరు, పెన్ పవర్,మే 28;**తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పి, రాష్ట్ర దశ దిశను మార్చిన యుగపురుషుడు, మహానేత, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు అని కొత్తపేట నియోజకవర్గ శాసనసభ్యులు బండారు సత్యానందరావు కొనియాడారు. ఆలమూరు మండలంలోని చెముడులంక, పెదపళ్ల క్లస్టర్లలో నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ మహానాడు రెండో రోజు వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. జోహార్ ఎన్టీఆర్, జై తెలుగుదేశం నినాదాలతో కార్యకర్తలు సభా ప్రాంగణంలో మారుమ్రోగాయి . పార్టీ జెండాలు, కేరింతల మధ్య మహానాడు వేడుకలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బలమైన పునాదులతో తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగు ప్రజల రాజకీయ చరిత్రలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టిన మహానాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించి పేద ప్రజల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. రాష్ట్రంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నాయకుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. తెలుగు ప్రజల చరిత్రలో ఎన్టీఆర్ ఎప్పటికీ శిఖరాగ్రాన నిలుస్తారని అన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అసలైన బలం, బలగమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గ్రామస్థాయిలో పార్టీ కోసం శ్రమించే ప్రతి కార్యకర్తే టీడీపీకి వెన్నెముక అని కొనియాడారు. కార్యకర్తల త్యాగాలు, అంకితభావం వల్లే పార్టీ దేశ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు సాధించిందన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. యువనేత నారా లోకేష్ యువతలో కొత్త ఆలోచనలు, రాజకీయ చైతన్యం నింపుతూ పార్టీకి కొత్త శక్తిని తీసుకొస్తున్నారని అన్నారు. ప్రజల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని తెలిపారు. మహానాడు కార్యక్రమాలకు చెముడులంక, పెదపళ్ల క్లస్టర్లతో పాటు పరిసర గ్రామాల నుంచి భారీగా కార్యకర్తలు తరలివచ్చారు. మహిళలు, యువత, సీనియర్ నాయకులు ఉత్సాహంగా పాల్గొని సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రెండో రోజు కార్యక్రమాల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులకు మహిళలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలు, యువత, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహానాడు వేడుకలు ప్రారంభం నుంచి ముగింపు వరకు ఉత్సాహభరిత వాతావరణంలో సాగి పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపాయి.మహానాడు కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడంలో క్లస్టర్-9 ఇన్‌చార్జ్‌లు నాగిరెడ్డి వెంకటరత్నం, మెర్ల గోపాలస్వామి, క్లస్టర్-10 ఇన్‌చార్జ్‌లు సలాది నాగేశ్వరరావు, వంటిపల్లి సతీష్ కీలక పాత్ర పోషించారని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రశంసించారు. భారీ స్థాయిలో కార్యకర్తలను సమన్వయం చేస్తూ మహానాడు వేడుకలను విజయవంతం చేసినందుకు టీడీపీ మండల అధ్యక్షుడు ఈదల సత్తిబాబును ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. పార్టీ కార్యక్రమాల నిర్వహణలో నాయకులు, కార్యకర్తలు చూపిన అంకితభావం ఆదర్శనీయమని కొనియాడారు.

## మహిళల ఆరోగ్యమే కుటుంబ ఆరోగ్యానికి పునాది

**ఆత్మీయ ఆసుపత్రిలో మహిళల ఆరోగ్యం పై అవగాహన సదస్సు**



**కాకినాడ, పెన్ పవర్,మే 28:**అంతర్జాతీయ మహిళల ఆరోగ్య దినోత్సవం మరియు ప్రపంచ రుతుక్రమ పరిశుభ్రత దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఆత్మీయ ఆసుపత్రిలో డాక్టర్ ఆడబాల మాధవి ఆధ్వర్యంలో మహిళలకు ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మే 28న ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళల ఆరోగ్య దినోత్సవం మరియు ప్రపంచ రుతుక్రమ పరిశుభ్రత దినోత్సవాన్ని నిర్వహిస్తారని తెలిపారు. మహిళల శారీరక, మానసిక, పునరుత్పత్తి ఆరోగ్య హక్కులపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. మహిళలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చూడడం, ప్రసవ సమయంలో మరణాలను తగ్గించడం, వారి ఆరోగ్య హక్కులను పరిరక్షించడం అత్యంత ముఖ్యమన్నారు. డాక్టర్ ఆడబాల మాధవి మాట్లాడుతూ, మహిళల ఆరోగ్యానికి గర్భధారణ సమయంలోనే కాకుండా బాల్యం నుంచి వృద్ధాప్యం వరకు ప్రతి దశలోనూ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మహిళలు ఐరన్, కాల్షియం అధికంగా ఉండే పోషకాహారం తీసుకోవాలని, థైరాయిడ్, బీపీ, షుగర్‌తో పాటు రొమ్ము మరియు గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను క్రమం తప్పకుండా చేయించుకోవాలని సూచించారు. రుతుక్రమం ప్రతి మహిళ జీవితంలో సహజమైన ప్రక్రియ అని, దీనిపై సమాజంలో ఉన్న సిగ్గు, అపోహలను తొలగించి పరిశుభ్రతపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. 2026 సంవత్సర థీమ్ "అంతా కలిసి రుతుక్రమానికి అనుకూలమైన ప్రపంచాన్ని నిర్మిద్దాం" అనే సందేశాన్ని అందరికీ చేరవేయాలని పిలుపునిచ్చారు. రుతుక్రమ సమయంలో సరైన పరిశుభ్రత పాటించకపోతే గర్భాశయ ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మహిళల ఆరోగ్యం, రుతుక్రమం వంటి అంశాలపై ఇంట్లోనూ, సమాజంలోనూ బహిరంగంగా మాట్లాడే వాతావరణం ఏర్పడితేనే మహిళలు ఎలాంటి భయం, మొహమాటం లేకుండా ఆరోగ్యంగా, ఆత్మవిశ్వాసంతో జీవించగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీవల్లి, డాక్టర్ పద్మావతి తదితరులు పాల్గొనగా, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఖరీఫ్ సాగునీటి విడుదల కార్యక్రమానికి రైతులు రావాలి

**డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ ఆహ్వానం**



**కాజులూరు, పెన్ పవర్ మే 28:** ఖరీఫ్ పంటల సాగు కోసం గోదావరి తూర్పు డెల్టా పరిధిలోని మూడు జిల్లాలకు సాగునీటి విడుదల కార్యక్రమాన్ని ఈ నెల 31వ తేదీ ఆదివారం ఉదయం 10.30 గంటలకు ధవలేశ్వరం గ్రామంలోని సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ వద్ద నిర్వహించనున్నట్లు గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతులు,ప్రజాప్ర తినిధులు,ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఆయన ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కాజులూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొండా వెంకన్న, కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు,డీసీ లకాని కృష్ణ చైతన్య, జనసైనికులు శిరిగినెడి చంద్రబాబు నాయుడు, బొండా ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు. ఖరీఫ్ సాగుకు సమయానికి నీరు విడుదల చేయడం రైతులకు ఎంతో ఉపయోగకరమని,వ్యవసాయాభివృద్ధికి ఇది కీలకమని నాయకులు పేర్కొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

అర్హులకు ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేసిన తుమ్మలపల్లి రమేష్.




**కిర్లంపూడి,పెన్ పవర్,మే 28:** ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జగ్గంపేట నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ అన్నారు. తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గౌతమి నేత్రాలయం వైద్య బృందం సహకారంతో కిర్లంపూడి మండలం రామచంద్రాపురం గ్రామ సచివాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.

రామచంద్రాపురం, తామరాడ, గోనేడ, సోమవరంపేట, పాలెం గ్రామాలకు చెందిన సుమారు 500 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించగా, అవసరమైన 200 మందికి తుమ్మలపల్లి రమేష్ తన సొంత ఖర్చులతో ఉచిత కళ్లజోళ్లు పంపిణీ చేశారు. క్యాటరాక్ట్ సమస్యతో బాధపడుతున్న పలువురిని గుర్తించి వారికి ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు వైద్య బృందం తెలిపారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్, మాదారపు వీరబాబు, గంధం శ్రీను, గంధం వెంకన్న, కొలమూరు బుజ్జి, గుంటముక్కల చిన్న, కొలమూరు భద్ర, రేవూరి శ్రీను, గౌతమీ నేత్రాలయం వైద్య సిబ్బంది,జనసేన నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు ముందస్తు భద్రతా ఏర్పాట్ల సమీక్ష

చామవరంలో ఏర్పాట్లు పరిశీలించిన ఇంచార్జ్ ఎస్పీ రాహుల్ మీనా



**కాకినాడ, పెన్ పవర్,మే 28:** రానున్న జూన్ 1న తుని మండలం చామవరం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించనున్న నేపథ్యంలో కాకినాడ జిల్లా ఇంచార్జ్ ఎస్పీ రాహుల్ మీనా ముందస్తు భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో విస్తృతంగా సమీక్షించారు.ముఖ్యమంత్రి కాన్వాయ్ ప్రయాణించే రూట్ మ్యాప్, సభా వేదిక, బారికేడ్ల నిర్మాణం, ట్రాఫిక్ నియంత్రణ పాయింట్లను ఆయన నిశితంగా పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. పర్యటన సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సమీక్షా కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఎస్. శ్రీనివాసరావు, ఎస్బీ డీఎస్పీ కెవివి సత్యనారాయణ, పెద్దాపురం డీఎస్పీ ఏబీజీ తిలక్, ఏఆర్ డీఎస్పీ వి.జి. శ్రీహరిరావుతో పాటు రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, సీఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నవరం బైపాస్ నమూనా ఆలయం, ప్రసాదం కౌంటర్లను పరిశీలించిన

దేవస్థానం ఈవో నల్ల సూర్య చక్రధరరావు



**అన్నవరం మే 28 పెన్ పవర్ :**కాకినాడ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థాన కార్యనిర్వహణాధికారి (ఈవో) నల్లశీ సూర్యచక్రధరరావు గురువారం క్షేత్రస్థాయిలో విస్తృత పర్యటన చేపట్టారు. భక్తుల సౌకర్యార్థం, ఆలయ సేవల నాణ్యతను మెరుగుపరిచే చర్యల్లో భాగంగా ఆయన ఈ తనిఖీలు నిర్వహించారు.

బైపాస్ రోడ్డులో ఉన్న నమూనా ఆలయాన్ని సందర్శించిన ఈవో, అక్కడ భక్తులకు అందుతున్న సేవలపై అధికారులతో సమీక్షించారు. అనంతరం నమూనా ఆలయ ప్రాంగణంలోని ప్రసాదం కౌంటర్‌ను స్వయంగా పరిశీలించారు. స్వామివారి ప్రసాదం పంపిణీలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, క్యూలైన్లు సజావుగా సాగేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు.

దేవస్థాన పరిసర ప్రాంతాల పారిశుధ్యం, భక్తుల మౌలిక వసతులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆలయ పవిత్రత ఉట్టిపడేలా పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులకు ఈవో నల్లశీ సూర్య చక్రధరరావు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ పర్యటనలో దేవస్థానం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తులకు ఇబ్బంది కలగకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలి:



అన్నవరం ఈఓ నల్లం సూర్య చక్రధరరావు సమగ్ర సమీక్ష

**అన్నవరం మే 28 పెన్ పవర్ :**కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యంగా దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి (ఈఓ) నల్లం సూర్య చక్రధరరావు పారిశుధ్య టెండర్ దారులతో మరియు అధికారులతో ముఖ్యమైన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆలయ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో దేవస్థానంలో పారిశుధ్య సేవలు అందిస్తున్న శానిటరీ సంస్థ ప్రతినిధులతో ఆయన సుదీర్ఘంగా చర్చించారు.

రత్నగిరి కొండపైకి నిత్యం వేలాది మంది భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో, క్షేత్ర పరిధిలో ఎక్కడా పారిశుధ్య లోపాలు తలెత్తకుండా పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని కార్యనిర్వాహణ అధికారి నల్లం సూర్య చక్రధరరావు స్పష్టం చేశారు. ముఖ్యంగా పబ్లిక్ హాలిడేస్, సెలవు దినాలు, మరియు ప్రముఖ పర్వదినాలలో దేవస్థానానికి భక్తులు అత్యధిక సంఖ్యలో తరలివస్తుంటారని, అటువంటి సమయాల్లో స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు పారిశుధ్యం పరంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఈఓ నల్లశీ సూర్య చక్రధరరావు ఆదేశించారు. స్వామివారి ఆలయ ప్రాంగణం, క్యూ లైన్లు, వ్రత మండపాలు, కాటేజీలు, మరియు ఘాట్ రోడ్డు పరిసరాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి.

వ్యర్థాల తక్షణ తరలింపు: కొండపై సేకరించిన చెత్తను, వ్యర్థాలను ఎక్కడికక్కడ నిల్వ ఉంచకుండా, తక్షణమే తరలించేందుకు శానిటరీ సంస్థ తగిన చర్యలు తీసుకోవాలి.

రద్దీ రోజుల్లో ప్రత్యేక ప్రణాళిక: సెలవు దినాలు, పర్వదినాల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు అదనపు సిబ్బందిని కేటాయించాలని, దేవస్థానం పర్యవేక్షక సిబ్బందితో నిరంతరం సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వహించాలి.

ప్లాస్టిక్ రహిత క్షేత్రం: అన్నవరం పుణ్యక్షేత్రాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు, పర్యావరణ పరిరక్షణకు శానిటరీ యాజమాన్యం మరియు సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

పవిత్రమైన అన్నవరం క్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, పారిశుధ్య నిర్వహణలో రాజీ పడకుండా పనిచేయాలని శానిటరీ సంస్థవారిని మరియు దేవస్థానం అధికారులను కార్యనిర్వాహణ అధికారి నల్లం సూర్య చక్రధరరావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.సి. బాబురావు (అధికారి), అసిస్టెంట్ కమిషనర్ (ఏ.సి.) మంజుల, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈ.ఈ.) రామకృష్ణ, శానిటరీ ఇన్స్పెక్టర్, శానిటరీ సూపరింటెండెంట్ మరియు దేవస్థానం అధికారులు అందరు పాల్గొన్నారు.

# కల్తీకి బ్రాండ్ అంబాసిడర్ జగన్



**టీడీపీలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం : మంత్రి సుభాష్, ఎంపీ హరీష్ మాధుర్**

**కాజులూరు, పెన్ పవర్ మే 28:** వైసీపీ అధినేత జగన్ రాష్ట్రానికి పట్టిన శని, కల్తీకి బ్రాండ్ అంబాసిడర్‌గా మారారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తీవ్రస్థాయిలో విమర్శించారు. మహానాడు రెండో రోజు కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండలం కోలంక గ్రామంలో నిర్వహించిన హైబ్రిడ్ మహానాడులో అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్, కోనసీమ జిల్లా టీడీపీ అధ్యక్షులు గుత్తుల సాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు, నియోజకవర్గ పరిశీలకురాలు మజ్జి పద్మావతి, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, టీడీపీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యంతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా హైబ్రిడ్ మహానాడు ఉత్సాహభరితంగా జరుగుతోందన్నారు. మహిళలకు పెద్దపీట వేస్తూ అధిష్టానం కీలక తీర్మానాలు చేయడం హర్షణీయమన్నారు. మహిళలకు సమాన హక్కులు కల్పించడమే కాకుండా, సూపర్ సిక్స్ హామీలను విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. స్త్రీశక్తి పథకం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం వంటి పథకాలు మహిళా సంక్షేమానికి నిదర్శనమని తెలిపారు.

మహిళా సాధికారత లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంటే, జగన్ మాత్రం తన తల్లిని, చెల్లిని కూడా బయటకు పంపించారని విమర్శించారు. వైసీపీకి, టీడీపీకి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని చమత్కరించారు. జగన్ పాలనలో జే-బ్రాండ్ మద్యం, గంజాయి, అక్రమ మైనింగ్ పెరిగిపోయాయని ఆరోపించారు.కూటమి ప్రభుత్వం చరిత్ర సృష్టిస్తూ 164 సీట్లు సాధిస్తే, జగన్ 154 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయి రికార్డు సృష్టించారని ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ఒకే ఒక్క సీటుకే పరిమితమవుతుందని జోస్యం చెప్పారు.టీడీపీ కార్యకర్తల సంక్షేమమే పార్టీ లక్ష్యమని, కార్యకర్త ఎవరైనా అకాల మరణం చెందితే రూ.5 లక్షల ప్రమాద బీమా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్ మాట్లాడుతూ, రానున్న 2029 ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని పార్టీ అధిష్టానం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమన్నారు. మహిళా సాధికారతకు టీడీపీ ఇచ్చే ప్రాధాన్యతకు ఇదే నిదర్శనమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,875 క్లస్టర్లలో హైబ్రిడ్ మహానాడు విజయవంతంగా నిర్వహించడం పార్టీ శక్తిని చాటిందన్నారు.ఎన్టీఆర్ ఆశయ సాధనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, పరిశీలకురాలు మజ్జి పద్మావతి, కాజులూరు మండల టీడీపీ అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి (డాక్టర్ బాబు), క్లస్టర్ ఇన్‌చార్జ్ వనుం వీరబ్రహ్మం, కో-క్లస్టర్ దడాల సత్తిబాబు, రామచంద్రపురం పట్టణ అధ్యక్షులు ఉండవెల్లి శివ, రేవు శ్రీను, సుబ్రహ్మణ్యం, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అనంతరం పలువురు సీనియర్ టీడీపీ కార్యకర్తలను మంత్రి సుభాష్, ఎంపీ హరీష్ మాధుర్, వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. అనంతరం టీ. మామిడాడ, గొల్లపాలెం, వెల్ల గ్రామాల్లో నిర్వహించిన మహానాడు కార్యక్రమాల్లో కూడా మంత్రి సుభాష్ పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఆశయాలే తెలుగుదేశం పార్టీకి మార్గదర్శకం: ఎమ్మెల్యే బండారు







**కొత్తపేట,పెన్ పవర్,మే 28:**
దేశం గర్వించదగ్గ నాయకుల్లో స్వర్గీయ నందమూరి తారక రామారావు అగ్రగామి అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. గురువారం ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా కొత్తపేట బస్టాండ్ సెంటర్‌తో పాటు వాడపాలెంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు ఎమ్మెల్యే బండారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఏపీ బీసీ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారితో కలిసి క్లస్టర్-6 కాపు కళ్యాణ మండపంలో నిర్వహించిన డిజిటల్ మహానాడులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం ఆలోచించిన మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలకు ఆయన ఆద్యుడిగా నిలిచారని గుర్తుచేశారు.

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న కార్యకర్తలే పార్టీకి బలమని పేర్కొన్నారు. గెలుపోటములు, ఎన్నో రాజకీయ సంక్షోభాలు ఎదురైనా కార్యకర్తల త్యాగాలతోనే పార్టీ నిలబడిందన్నారు. “సమాజమే దేవాలయం -- పేద ప్రజలే దేవుళ్లు” అనేది తెలుగుదేశం పార్టీ సిద్ధాంతమని తెలిపారు.మహానాడుకు హాజరైన కార్యకర్తలు, అభిమానులకు స్వయంగా భోజనం వడ్డించిన ఎమ్మెల్యే బండారు, పార్టీకి విశేష సేవలు అందించిన సీనియర్ మహిళా మణులను, సీనియర్ టిడిపి నాయకులను ఘనంగా సన్మానించారు. వారి సేవలను కొనియాడుతూ పార్టీ బలోపేతానికి చేసిన కృషిని అభినందించారు.

2024 ఎన్నికల్లో కొత్తపేట నియోజకవర్గంలో 56,479 ఓట్ల భారీ మెజారిటీతో తనను నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలిపించిన కార్యకర్తల రుణం ఎప్పటికీ తీర్చలేనిదని భావోద్వేగానికి లోనయ్యారు. కార్యకర్తలందరికీ పాదాభివందనం చేస్తున్నానని తెలిపారు.

సుశిక్షితులైన కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి శ్రీరామరక్ష అని, పార్టీ అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# కాజులూరులో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు





★ గొల్లపాలెంలో డిజిటల్ మహానాడులో తమ్ముళ్ల సందడి
★ దేగల నాగేంద్ర,వీర్రాజు చౌదరిలకు మంత్రి సుభాష్ ప్రత్యేక అభినందనలు

**కాజులూరు,పెన్‌పవర్,మే28:** మండలంలో రెండో రోజు డిజిటల్ మహానాడు కార్యక్రమానికి భారీగా తరలివచ్చారు.తిరుమల ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా కార్యకర్తలు, కూటమి నాయకులు మంగళగిరి పార్టీ కార్యాలయంలో బలపర్చిన తీర్మానాలను వీక్షించారు.మహానాడు కార్యక్రమానికిముందు ఎన్టీఆర్ టీడీపీ మండల అధ్యక్షులు చవ్వాకుల డాక్టర్ బాబు,పార్టీ సీనియర్ నాయకులు ,మాజీ ఎంపీపీ యాళ్ల కృష్ణారావు,పార్టీ పరిశీలకురాలు మజ్జి పద్మావతి ,చుండ్రు వీర్రాజు చౌదరి ,క్లస్టర్ ఇన్ చార్జి పలివెల రాజు,సొసైటీ అధ్యక్షులు అంగర కృష్ణ తదితరులు స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.అనంతరం చుండ్రు వీర్రాజు చౌదరి,డాక్టర్ బాబు, మాజీ ఎంపీపీ ,నక్కా శ్రీను ఆధ్వర్యంలో టీడీపీ పరిశీలకురాలు పద్మావతి పార్టీ జెండా ఆవిష్కరించారు.అనంతరం టీడీపీ పార్టీ సిద్ధాంతాలను ఆమె కూటమి నాయకులకు వివరించారు.చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించినందుకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం పార్టీ సీనియర్ నాయకులు ,పార్టీ అభిమాని చుండ్రు వీర్రాజు చౌదరి ఏర్పాటు చేసిన తెలుగు రుచులను తెలుగు తమ్ముళ్లు ఆరగించారు.చౌదరి ఏర్పాటు చేసిన విందు ఆహా ఏమి రుచి! తినరా మైమరచి అన్నట్టు ఉంది.మధ్యాహ్నం గొల్లపాలెం మహానాడుకు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి రాకతో కార్యకర్తల్లో మరింత ఉత్సాహం పెరిగింది.ఎన్టీర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఎన్టీఆర్ అమరహై..జై తెలుగు దేశం అంటూ మంత్రి నినదించారు.అనంతరం ఎన్టీఆర్ జన్మదినాన్ని పురస??కరించుకుని మంత్రి భారీ కేక్ కట్ చేసి క్లస్టర్ ఇన్ చార్జిలకు , గ్రామ కమిటీ అధక్షులకు , కూటమి నాయకులకు తినిపించారు.అనంతరం మంత్రి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు.వైసీపీ పాలనలో ఎక్కడా ఒక రోడ్డు ఏసిన దాఖలాలు లేవు,రాష్ట్ర అభివృద్ధి శూన్యం అంటూ విమర్శించారు.గొడ్డలి పార్టీ ఎంత చరిత్ర సృష్టించినా ప్రజలు 11 సీట్లకే పరిమితం చేశారంటూ ఎద్దేవా చేశారు.ఆంధ్రా ప్రజలు చాలా తెలివైనవారంటూ మంత్రి సుభాష్ గుర్తుచేశారు.త్వరలో రామచంద్రపురంను సువర్ణ రామచంద్రపురంగా మార్చడం జరుగుతుందన్నారు.ఇప్పటికే ఒక చెరువు సుందరీకరణ పనులు జరుగుతున్నాయని మంత్రి గుర్తుచేశారు.గొల్లపాలెంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమానికి రెండు రోజులు పాటు తిరుమల ఫంక్షన్ హాల్ ను ఉచితంగా పార్టీకి ఇచ్చినందుకు జనసేన యువ నాయకులు దేగల నాగేంద్రను, భారీగా భోజన ఏర్పాటు చేసిన చుండ్రు వీర్రాజు చౌదరిని మంత్రి సుభాష్ అభినందించారు. గొల్లపాలెం లో భోజనాలు అంటేనే చౌదరి టక్కున గుర్తొస్తారని పేర్కొన్నారు.త్వరలో వీర్రాజు చౌదరికి పార్టీ ఏర్పాటు చేసిన కమిటీ ద్వారా మంచి పదవి వరిస్తుందని ఆయన గుర్తుచేశారు.దీంతో కార్యకర్తలు ఒక్కసారిగా ఎగిరి గంతేశారు.కోలంక,గొల్లపాలెంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమాలు సక్రంగా ఆర్గనైజ్ చేసినందుకు డాక్టర్ బాబు కు ప్రత్యేకించి అభినందనలు తెలిపారు.అలాగే క్లస్టర్ ఇన్ చార్జీలను, గ్రామకమిటీలను ,కూటమి నాయకులకు పేరు పేరునా అభినందనలు తెలిపారు.అనంతరం కాజులూరు మండల మహిళా అధ్యక్షురాలు బొమ్మిడి సోమాలమ్మను మంత్రి ఘనంగా సత్కరించారు.అనంతరం మండల పార్టీ అధ్యక్షులు చవ్వాకుల డాక్టర్ బాబు క్లస్టర్ ఇన్ చార్చి పలివెల రాజును,అలాగే కోలంకలో క్లస్టర్ ఇన్‌చార్జి సలాది సాయిబాబును సాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో తోట కృష్ణ, కోట తాతబ్బాయి, వల్లు అర్జనరావు, సొసైటీ అధ్యక్షులు పితాని సతీష్ కుమార్,చందాల ఆదినారాయణ, అంగర శ్రీను, కొల్లి హనుమంతు చౌదరి, బొడ్డు నాగమల్లి, ఎర్రంనీడి గోవిందు , దడాల నాగార్జున , భువనేశ్వరి,వనుం వీరబ్రహ్మం, రెడ్డి శేషారావు, పేపకాయల బాబ్జి, పెంకే అప్పారావు, గుత్తుల అప్పారావు, నామాల శ్రీను, చొల్లంగి గోవిందు, దవులూరి సురేష్ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## ర్యాలి గ్రామంలో ఇరిగేషన్ కాలువ గట్టు మట్టి తరలింపు

గట్టు బలహీనతపై గ్రామస్తుల ఆందోళన.. తక్షణ చర్యలు కోరుతున్న రైతులు





**ఆత్రేయపురం పెన్ పవర్ మే 28:**ఆత్రేయపురం మండలం పరిధిలోని ర్యాలి గ్రామం శివారు బుల్లియ్య రేవు సమీపంలో ఇరిగేషన్ కాలువ గట్టు మట్టి తరలింపు వ్యవహారం స్థానికంగా ఉద్రిక్తతకు దారితీసింది. అడగోలుగా జరుగుతున్న ఈ మట్టి తరలింపు కారణంగా కాలువ గట్టు బలహీనమవుతోందని గ్రామస్తులు, రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గ్రామస్తుల సమాచారం ప్రకారం, గత కొన్ని రోజులుగా కాలువ గట్టు ప్రాంతం నుంచి మట్టిని వాహనాల్లో తరలిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ చర్యల వల్ల గట్టు నిర్మాణం దెబ్బతిని, రాబోయే వర్షాకాలంలో భారీ నీటి ప్రవాహాన్ని తట్టుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని స్థానికులు భయపడుతున్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల గట్టు చిన్నచిన్న కోతలకు గురవుతున్నట్లు వారు చెబుతున్నారు.కాలువ గట్టు అనేది గ్రామ వ్యవసాయ జీవనాధారానికి కీలకమైన నిర్మాణం కావడంతో, దాని భద్రతపై ఎటువంటి నిర్లక్ష్యం చేసినా పెద్ద నష్టం సంభవించే అవకాశం ఉందని రైతులు అంటున్నారు. నీటి ప్రవాహం పెరిగిన సమయంలో గట్టు బలహీనంగా ఉంటే సమీప పొలాలు ముంపుకు గురయ్యే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. అలాగే పంట పొలాలకు సాగునీటి సరఫరా కూడా అంతరాయం కలగవచ్చని ఆందోళన వ్యక్తమవుతోంది.

స్థానికుల అభిప్రాయం ప్రకారం, ఈ మట్టి తరలింపు పనులు అధికారిక అనుమతులతో జరుగుతున్నాయా లేదా అన్నది స్పష్టత లేకపోవడం మరింత అనుమానాలకు దారితీస్తోంది. కొంతమంది గ్రామస్తులు రాత్రివేళల్లో కూడా వాహనాలు తిరుగుతున్నాయని పేర్కొంటూ, దీనిపై తక్షణ విచారణ అవసరమని కోరుతున్నారు.

ఈ నేపథ్యంలో గ్రామ రైతులు, ప్రజలు కలిసి సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులను వెంటనే స్థల పరిశీలన చేయాలని, మట్టి తరలింపును తాత్కాలికంగా నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే గట్టు బలహీనమైన ప్రాంతాల్లో వెంటనే రిపేర్ పనులు చేపట్టి పటిష్టం చేయాలని కోరుతున్నారు.

ఇరిగేషన్ అధికారులు స్పందించి స్పష్టమైన చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత తీవ్రం కావచ్చని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు.

# ప్రజల దాహార్తి తీర్చడమే లక్ష్యం

రామచంద్రపురం పురపాలక సంఘానికి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ వాటర్ ట్యాంక్ బహుకరణ





**రామచంద్రపురం, పెన్ పవర్,మే 28:** ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్‌ను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఘనంగా ప్రారంభించారు. ఆంధ్రుల ఆరాధ్య దైవం, మహానేత నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.స్థానిక లయన్స్ క్లబ్ కళ్యాణ మండపం మహానాడు వేదిక వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం, మున్సిపల్ కమిషనర్ కెవిఆర్ రాజు, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ పాల్గొని వాటర్ ట్యాంక్‌ను రామచంద్రపురం పురపాలక సంఘానికి దత్తతగా అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ లాంఛనంగా వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించి మహిళలకు తాగునీటిని పంపిణీ చేశారు. ప్రజల దాహార్తిని తీర్చే దిశగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు.సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ, ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా ప్రజాసేవే లక్ష్యంగా వేసవి కాలంలో తాగునీటి సమస్యలను తగ్గించేందుకు ఈ వాటర్ ట్యాంక్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలకు అవసరమైన చోట సేవ చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు.గతంలో కూడా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరో వాటర్ ట్యాంక్‌ను అందజేసి నీటి ఎద్దడి ఉన్న గ్రామాలకు తాగునీరు సరఫరా చేస్తున్న విషయాన్ని పలువురు గుర్తుచేశారు. వేసవి కాలంలో ప్రజలకు ఉపయోగపడే ఈ సేవా కార్యక్రమంపై స్థానికులు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఫౌండేషన్ సేవలను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఉండవల్లి శివ, మహిళా నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు టిడిపి డిజిటల్ మహానాడులో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు.





**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, మే 28:**మండల కేంద్రమైన పత్తిపాడు సర్ యు కన్వన్షన్ హాలులో క్లస్టర్ -05,క్లస్టర్ -06 పరిధిలో నిర్వహించిన రెండవ రోజు మహానాడు కార్యక్రమంలో నటసార్వభౌమ,విశ్వవిఖ్యాత తెలుగు సినీ ఖ్యాతిని ప్రపంచానికి సాటి చెప్పిన మహనీయుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారకరామారావు జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని ఆ మహనీయుని విగ్రహానికి ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ పేదవారికి కూడు,గూడు,గుడ్డ కల్పించాలని లక్ష్యంతో తెలుగుదేశం పార్టీని స్థాపించడమే కాకుండా, అనధికాలంలోనే ముఖ్యమంత్రి పదవి చేపట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పలు ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యవసాయ నష్టాలు.. అప్పుల భారం.. రైతు ప్రాణం తీసిన ఆర్థిక కష్టాలు



**ఆత్రేయపురం పెన్ పవర్ మే 28:**వ్యవసాయంలో వరుస నష్టాలు, పెరుగుతున్న అప్పులు ఓ రైతు జీవితాన్ని విషాదాంతం చేశాయి. గ్రామానికి చెందిన వీరవల్లి అయ్యప్ప (40) అనే రైతు ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన గ్రామంలో విషాదాన్ని నింపింది.

కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గత కొంతకాలంగా సాగులో ఆశించిన దిగుబడులు రాకపోవడంతో అయ్యప్ప తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. పంటల కోసం చేసిన అప్పులు తిరిగి చెల్లించే పరిస్థితి లేకపోవడంతో మానసికంగా కుంగిపోయిన అయ్యప్ప ఈ నెల 27వ తేదీ రాత్రి తన పొలం వద్ద పురుగుమందు సేవించాడు.

అపస్మారక స్థితిలో ఉన్న అయ్యప్పను గమనించిన కుటుంబ సభ్యులు, బంధువులు వెంటనే రాజమండ్రి ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కాకినాడకు తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.రైతు మృతితో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడి భార్య వీరవల్లి నాగలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు తో ఆత్రేయపురం ఎస్సై ఎస్ రాము కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. రైతు మృతిపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వము బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు.

# గుజరాత్ వర్సెస్ రాజస్థాన్ మధ్య హైవోల్టేజ్ పోరు..

# మ్యాచ్ టికెట్లు ఎక్కడ కొనాలంటే!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (IPL 2026)లో మరో హై-వోల్టేజ్ పోరుకు సమయం ఆసన్నమైంది. మే 29న న్యూ చండీగఢ్‌లోని న్యూ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరగబోయే క్వాలిఫయర్-2 మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ (GT) వర్సెస్ రాజస్థాన్ రాయల్స్ (RR) జట్ల మధ్య ఫైనల్ బెర్త్ కోసం హోరాహోరీగా తలపడబోతున్నాయి. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఆదివారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగే గ్రాండ్ ఫైనల్‌లో డిఫెండింగ్ ఛాంపియన్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తో పోటీపడనుంది.

**న్యూ చండీగఢ్ రికార్డులు:**
ముల్లాన్‌పూర్‌లోని 'మహారాజా యాదవీంద్ర సింగ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం సామర్థ్యం 38,000గా ఉంది. 2024 నుంచి ఇది పంజాబ్ కింగ్స్ జట్టుకు అధికారిక హోమ్ గ్రౌండ్‌గా మారిపోయింది.

**పిచ్ రిపోర్ట్:** ఇది బ్యాటింగ్‌కు ఎంతో అనుకూలమైన పిచ్. ఇక్కడ ఇప్పటివరకు 16 ఐపీఎల్ మ్యాచ్‌లు జరగ్గా.. మొదట బ్యాటింగ్ చేసిన జట్లు 8 సార్లు, ఛేజింగ్ చేసిన జట్లు 8 సార్లు గెలిచాయి.

**రాజస్థాన్ కిరాక్ రికార్డ్:** ఇక్కడ ఆసక్తికరమైన విషయం ఏంటంటే, రాజస్థాన్ రాయల్స్ ఈ మైదానంలో ఆడిన మొత్తం 4 మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించి అజేయంగా నిలిచింది

**టికెట్లు ఎక్కడ కొనాలి?:**
క్వాలిఫయర్-2 మ్యాచ్ టికెట్లు District by Zomato యాప్, వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి.

**టికెట్ ధరలు:** స్టాండ్‌లు, సీట్ల లభ్యతను బట్టి టికెట్ ధరలు రూ. 2,250 నుంచి రూ. 17,500 వరకు ఉన్నాయి. కస్టమర్లు తాజా ధరల కోసం డిస్ట్రిక్ట్ ప్లాట్‌ఫారమ్‌ను చెక్ చేసుకోవచ్చు.

**టికెట్ బుకింగ్, ఎంట్రీ రూల్స్ ఇవే:**
స్టేడియానికి వెళ్లే ప్రేక్షకులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు నిర్వాహకులు కొన్ని కఠినమైన నిబంధనలను విధించారు.

**టికెట్ల పరిమితి:** ఒక ట్రాన్సాక్షన్‌కు గరిష్టంగా 4 టికెట్లు మాత్రమే బుక్ చేసుకోవచ్చు.. అంతకంటే ఎక్కువ టికెట్లు కావాలనుకుంటే bulkbooking@district.in ద్వారా కొనుగోలు చేయాల్సి ఉంటుంది.

రెండేళ్లలోపు వారికి నో టికెట్: అన్ని వయసుల వారికి ప్రవేశం ఉంది. కానీ 2 సంవత్సరాల లోపు ఉన్నవారికి స్టేడియంలోకి వచ్చేందుకు టికెట్ అవసరం లేదు.. రెండు కంటే కంటే ఎక్కువ వయస్సు ఉన్న ప్రతి ఒక్కరికీ టికెట్ తప్పనిసరి.

మైనర్ల పర్యవేక్షణ: 18 ఏళ్ల లోపు ఉన్న పిల్లలు కచ్చితంగా టికెట్ కలిగిన పెద్దల
పర్యవేక్షణలోనే స్టేడియంలోకి రావాల్సి ఉంటుంది.

గేట్ల ఓపెనింగ్ టైమింగ్: మ్యాచ్ రాత్రి 7:30 కి ప్రారంభమవుతుండగా, స్టేడియం గేట్లు సాయంత్రం 4:00గావీ కే ఓపెన్ అవుతాయి. ఎలాంటి రద్దీ లేకుండా ప్రవేశించడానికి ముందే టికెట్లను దగ్గర సిద్ధం చేసుకుని పెట్టుకోవాలి.

బుకింగ్ టైమర్: టికెట్లు కార్ట్‌లో యాడ్ అయిన తర్వాత బుకింగ్ పూర్తి చేయడానికి కేవలం 10 నిమిషాల సమయం మాత్రమే ఉంటుంది.

**M-Tickets నిబంధన:** టికెట్ కొనుగోలు చేసిన తర్వాత డిజిటల్ టికెట్లను (M-tickets) డౌన్‌లోడ్ చేయడానికి వీలుండదు. ఇవి కేవలం ఋఱుర్‌తీఱుఙ యాప్‌లోని ప్రొఫైల్ సెక్షన్‌లో మాత్రమే కనిపిస్తాయి. ఎంట్రీ దగ్గర దాన్నే చూపించాలి.

**రీఫండ్ పాలసీ:** ఐపీఎల్ టికెట్లు నాన్-కన్సిలబుల్, నాన్-రీఫండబుల్. ఒకవేళ మ్యాచ్ ఒక్క బంతి కూడా పడకుండా పూర్తిగా రద్దయితేనే రీఫండ్ చేయబడుతుంది.

# 15 ఏళ్లకే కోట్లకు పడగెత్తిన వైభవ్... ఆస్తి ఎంతో తెలుసా?

- 15 ఏళ్లకే క్రికెట్‌లో సంచలనంగా మారిన వైభవ్ సూర్యవంశీ
- రూ.10 కోట్లకు పైగా చేరిన నికర ఆస్తి
- ముంబైలో ఖరీదైన ఫ్లాట్, లగ్జరీ కార్లు, కోట్ల రూపాయల కాంట్రాక్టులు
- స్పాన్సర్‌షిప్‌ల ద్వారా భారీగా పెరుగుతున్న సంపాదన



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రస్తుతం భారత క్రికెట్ ప్రపంచంలో 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ పేరు మారుమోగిపోతోంది. ఐపీఎల్ 2026 ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్) తరఫున సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) పై కేవలం 29 బంతుల్లో 97 పరుగులు చేసి అందరి దృష్టినీ ఆకర్షించాడు. ఈ అద్భుత ప్రదర్శన తర్వాత అతని సంపాదన, నికర ఆస్తిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. చిన్న వయసులోనే ఈ యువ కెరటం రూ.10 కోట్లకు పైగా ఆస్తిని కూడబెట్టడం విశేషం.

**ఐపీఎల్ ద్వారా కోట్ల ఆదాయం**
2025 మెగా వేలంలో రాజస్థాన్ రాయల్స్ జట్టు వైభవ్‌ను రూ.1.1 కోట్లకు కొనుగోలు చేసింది. రెండో ఏడాది కూడా అదే మొత్తాన్ని జీతంగా అందుకుంటున్నాడు. దీంతో రెండేళ్లలో అతని ఐపీఎల్ జీతం రూ.2.2 కోట్లకు చేరింది. దీనికి అదనంగా ఆడిన ప్రతి మ్యాచ్‌కు రూ.7.5 లక్షల మ్యాచ్ ఫీజు లభిస్తుంది. ఇప్పటివరకు 22 మ్యాచ్‌లు ఆడిన వైభవ్‌కు కేవలం మ్యాచ్ ఫీజుల రూపంలోనే సుమారు రూ.1.65 కోట్లు అందాయి. అతని అద్భుత ఆటతీరు చూస్తుంటే, వేలంలో చెల్లించిన మొత్తం చాలా తక్కువ అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**ఆస్తులు.. ఖరీదైన బహుమతులు**
క్రికెట్ ఆదాయంతో పాటు వైభవ్‌కు విలువైన ఆస్తులు కూడా ఉన్నాయి. ముంబైలో సుమారు రూ.2.5 కోట్ల నుంచి రూ.3 కోట్ల విలువ చేసే విలాసవంతమైన అపార్ట్‌మెంట్‌ను అతను కొనుగోలు చేశాడు. బీహార్‌లోని సమస్తిపూర్ జిల్లా తాజ్‌పూర్‌లో ఉన్న అతని పూర్వీకుల ఇంటి విలువ కూడా రూ.40 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు ఉంటుందని అంచనా.
2025 ఐపీఎల్‌లో అత్యధిక స్ట్రైక్ రేట్ సాధించినందుకు బహుమతిగా రూ.17 లక్షల విలువైన టాటా కర్వ్ ఈవీ కారును గెలుచుకున్నాడు. రాజస్థాన్ రాయల్స్ సహ యజమాని రంజిత్ బర్తకూర్ అతనికి మెర్సిడెస్ బెంజ్ కారును బహుమతిగా ఇచ్చినట్లు సమాచారం. 2026 అండర్-19 ప్రపంచ కప్ ఫైనల్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచినందుకు అప్పటి బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నుంచి రూ.50 లక్షల నగదు బహుమతి కూడా అందుకున్నాడు.

**స్పాన్సర్‌షిప్‌లతో రెట్టింపు ఆదాయం**
ఐపీఎల్ జీతం, మ్యాచ్ ఫీజులు, ఆస్తులు, బహుమతుల విలువ కలిపి సుమారు రూ.7 కోట్లుగా ఉన్నప్పటికీ, వైభవ్‌కు పెరుగుతున్న స్పాన్సర్‌షిప్ ఒప్పందాలు అతని నికర ఆస్తిని గణనీయంగా పెంచుతున్నాయి. వివిధ బ్రాండ్లకు అంబాసిడర్‌గా వ్యవహరించడం ద్వారా వస్తున్న ఆదాయంతో అతని మొత్తం నికర ఆస్తి విలువ రూ.10 కోట్లు దాటి ఉంటుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. కేవలం 15 ఏళ్ల వయసులోనే ఈ స్థాయిలో సంపాదించడం అతని ప్రతిభకు, భవిష్యత్తుకు నిదర్శనంగా నిలుస్తోంది.

# వైభవ్ మామూలు ఆటగాడు కాదు.. అతనికి దిష్టి తీయండి..



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ తరఫున పరుగుల వరద పారిస్తున్న 15 ఏళ్ల చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీపై టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో ఆసక్తికర కామెంట్స్ చేశాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో కేవలం 29 బంతుల్లోనే 97 రన్స్ చేసి, త్రుటిలో ఫాస్టెస్ట్ సెంచరీ చేసే అవకాశాన్ని మిస్ చేసుకున్న వైభవ్ బ్యాటింగ్ కి ఆర్. అశ్విన్ ఫిదా అయ్యారు.


**వైభవ్‌కి దిష్టి తీయండి:**
నేను 15 ఏళ్ల కుర్రాడి కార్డును ఉపయోగించాలనుకోవడం లేదు.. కానీ, ఈ స్థాయి మానసిక పరిపక్వత సాధించడానికి ఈ వయసులో అతను ఎన్ని మ్యాచ్‌లు ఆడాడో చెప్పండి?.. సూర్యవంశీ ఒక సాధారణ ఆటగాడు కాదు.. అతనికి దిష్టి తగలకుండా చూసుకోవాలని వాళ్ల అమ్మానాన్నలకు రవిచంద్రన్ అశ్విన్ సూచనలు చేశాడు.

**వైభవ్ సూర్యవంశీ ప్రత్యేకతలు:**
సీజన్ లోపలే అద్భుతమైన మార్పులు: ఈ సీజన్ ఆరంభంలో షార్ట్ బాల్స్‌ను నేరుగా ఆడటానికి ప్రయత్నించినప్పుడు వైభవ్ టాప్ ఎడ్జ్ అవుతుండేది. కానీ, కేవలం ఒకే సీజన్ వ్యవధిలో తన బ్యాటింగ్‌ను మార్చుకున్నాడు.. ఎలిమినేటర్‌లో థర్డ్ మ్యాన్ మీదుగా అతను కొట్టిన ఆ అప్పర్ కట్ సిక్సరే అందుకు నిదర్శనం.. అంత త్వరగా తప్పులు సరిదిద్దుకోవడం గొప్ప విషయం అని పేర్కొన్నాడు.



రుహి సింగ్ యొక్క వైబ్రెంట్ పోర్ట్రే ఫోటోషూట్

# రష్మికపై ప్రేమతో మెడలో ఆర్!



టాలీవుడ్ స్టార్ కపుల్స్ విజయ్ దేవరకొండ-రష్మిక మందన్నల క్రేజ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. పెళ్లికి ఉందే ఇద్దరు ఎంతో వైరల్ అయిన జోడీ. వివాహం అనంతరం అదే నెట్టింట సంచలనం సృష్టిస్తున్నారు. తాజాగా ఎయిర్‌పోర్ట్‌లో కలిసి ఉన్న ఓ వీడియో సోషల్ మీడియాలో హల్చల్ చేస్తోంది. ఈ వీడియోలో విజయ్ దేవరకొండ మెడలో ధరించిన ఓ స్పెషల్ చైన్, దానికి ఉన్న పెండెంట్ అభిమానుల దృష్టిని విశేషంగా ఆకర్షిస్తుంది. ఆ పెండెంట్‌పై -=- అనే అక్షరం స్పష్టంగా కనిపిస్తుండటంతో.. నెటిజన్లు దీనిపై భిన్న రకాలుగా స్పందిస్తున్నారు. విజయ్ దేవరకొండ భార్య రష్మిక మందన్నపై ఉన్న ప్రేమను వ్యక్తపరచడానికి ఆర్ అనే అక్షరం ఉన్న పెండెంట్‌ను ధరించాడని అభిమానులు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే కొందరు నెటిజన్లు దీన్ని విజయ్ దేవరకొండకు సంబంధించిన -మంగళసూత్రం- అంటూ సరదాగా వ్యాఖ్యానిస్తున్నారు. సాధారణంగా భర్త పేరు వచ్చేలా భార్యలు ఆభరణాలు ధరించడం చూస్తుంటాం. కానీ ఇక్కడ విజయ్ భార్య పేరులోని మొదటి అక్షరాన్ని పెండెంట్‌గా మార్చుకుని మెడలో వేసుకోవడం సరికొత్త -హస్బెండ్ గోల్స్- ను సెట్ చేసిందని అభిమానులు ప్రశంసిస్తున్నారు. ఈ పెండెంట్ వెనుక భార్యపై ప్రేమే కాదు మరో ఆసక్తికరమైన ప్రచార కోణం కూడా ఉందనే చర్చ నడుస్తోంది. విజయ్ దేవరకొండ- రష్మిక మందన్న జంటగా నటిస్తోన్న తదుపరి చిత్రం పేరు -రణబాలి-. ఈ సినిమా పేరు కూడా -=- అక్షరంతోనే ప్రారంభం కావడంతో? విజయ్ ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లుగా అటు భార్యపై ప్రేమాభి మానాలను, ఇటు సినిమా ప్రమోషన్‌ను ఒకే పెండెంట్‌తో మేనేజ్ చేస్తున్నాడంటూ కొందరు అభిప్రాయ పడుతున్నారు. వివాహం తర్వాత ఈ క్రేజీ కపుల్ కలిసి నటిస్తోన్న మొదటి చిత్రం -రణబాలి- కావడం గమనార్హం. రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న పీరియాడిక్ డ్రామా 1854 నుండి 1878 మధ్య కాలంలో జరిగిన కొన్ని చారిత్రక అంశాల ఆధారంగా తెరకెక్కిస్తున్నారు. చరిత్ర పుస్తకాల్లో మరుగున పడిపోయిన కొన్ని వాస్తవ సంఘటనలను, లభించిన రికార్డుల ద్వారా ఈ సినిమాలో చూపించబోతున్నట్లు సమాచారం. ఈ చిత్రం సెప్టెంబర్ 11న ప్రేక్షకుల ముందుకు రానుంది. మరి -ఆర్- వెనుక ఉన్న అసలు సంగతి తేలాలంటే? విజయ్-రష్మికలో ఎవరో ఒకరు ఓపెన్ అయితే తప్ప ఆ గుట్టు వీడదు. సాధారణంగా ఇలాంటి సూచికలు చాలా మంది సెలబ్రిటీల మెడలో కనిపించడం సహజమే. వాటి గురించి కలిసినప్పుడు ప్రశ్నించినా? ఏమంత ఎగ్జైట్ మెంట్ గా భావించని సమాధానాలే వస్తుంటాయి.



మృణాల్ ఠాకూర్ చిక్ ఇండోర్ లుక్‌లో క్యాజువల్ గ్లామ్‌ని పునర్నిర్వచించాడు

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com